జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 219 | హైదరాబాద్, మే 29 శనివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# బీజేపీలోకి వెళ్తే.. సిరిసిల్లలో రెడీ!

## ఈటల వైపు అసంతృప్త నేతలు

## వలస నాయకుల్లో మళ్లీ అంతర్మథనం

## ఆసక్తికరంగా సిరిసిల్ల రాజకీయాలు



సిరిసిల్ల, మే 23, ప్రజాపాలన ప్రతినిధి: మాజీ మంత్రి ఈటల రాజేందర్ వైపు జిల్లాలోని పలువురు టీఆర్ఎస్ అసంతృప్త నేతలు చూస్తున్నారు. ఈటల బీజేపీలో చేరుతారనే ప్రచారం విస్తృతంగా సాగుతోంది. ఒక వేళ అదే జరిగితే జిల్లా రాజకీయాల్లో కూడా మార్పులు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా రాజకీయాలు విలక్షణంగా కనిపిస్తాయి. ఎప్పుడూ నేతలకు కీలెరిగి వాతపెట్టడం ఇక్కడి ప్రజలకు అలవాటు. మంత్రి కేటీఆర్ సిరిసిల్ల రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తరువాత ఓటర్లు ప్రజల్లో కొంత మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. అది నివురుగప్పిన నిప్పులాగానే భావిస్తున్నారు. ఇదే క్రమంలో టీఆర్ఎస్ నేతల్లో మాత్రం అసంతృప్తి పెరుగుతూ వస్తోంది. కొద్దిరోజులుగా టీఆర్ఎస్‌లో నాయకులు, ప్రజాప్రతినిధుల మధ్య అసంతృప్తులు పెరిగిపోతూ వస్తున్నాయి. ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులకు టీఆర్ఎస్‌లో సరైన స్థానం లభించడం లేదనే అసంతృప్తిలో ఉన్నారు.ఎన్నో ఏళ్లుగా జెండాలు మోసిన నాయకులు నామినేట్ పదవులు లభించక నిరాశలో ఉన్నారు. ఇదే క్రమంలో జిల్లాలో కాషాయదళం దూకుడు కూడా పెరుగుతూ వస్తోంది. ప్రజాసమస్యలు, ప్రభుత్వ విధానాలపై ఆందోళనలు చేపడుతున్నారు. సమస్యలపై మంత్రి కేటీఆర్‌ను నిలదీసే కార్యక్రమాలు చేస్తున్నారు. గత నెలలో ఇల్లంతకుంట మండల కేంద్రంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు వచ్చిన మంత్రి కేటీఆర్‌ను బీజేపీ, అనుబంధ పార్టీల నాయకులు, కార్యకర్తలు అడ్డుకోవడం చర్చనీయాంశంగా మారింది. టీఆర్ఎస్, బీజేపీ శ్రేణుల మధ్య యుద్ధవాతావరణం ఏర్పడడంతో పాటు ఇరు వర్గాలపై కేసులు నమోదు చేశారు. ఈక్రమంలో టీఆర్ఎస్‌లో ఆదరణలేని నాయకులు, ప్రజాప్రతినిధులు బీజేపీ వైపు దృష్టి (మిగతా 2లో...)

## 2-డీజీ ధరను తేల్చేశారు!




న్యూఢిల్లీ,మే 23, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా బాధితులకు డీఆర్‌డీవో అందుబాటులోకి తీసుకొచ్చిన 2-డీజీ(2-డియాక్సీ-డి-గ్లూకోజ్) ఔషధం ధరను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఒక్కో సాచెట్ ధరను రూ.990గా డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ నిర్ణయించినట్లు తన ప్రకటనలో పేర్కొంది. ఇదిలా ఉంటే డిస్కౌంట్ కూడా అందిస్తోంది డాక్టర్ రెడ్డీస్. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రులకు తక్కువకే లభించనుంది. ఆక్సిజన్ లెవల్స్ పడిపోయి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న కోవిడ్ బాధితులకు ఈ సాచెట్స్ ద్వారా త్వరగా ఉపశమనం లభిస్తోందని డీఆర్‌డీఓ ప్రకటించింది. నీటిలో కలుపుకుని తాగేలా పౌడర్ రూపంలో ఉన్న ఔషధానికి భారత ఔషధ నియంత్రణ సంస్థ ఇటీవలే అత్యవసర వినియోగం కింద అనుమతినిచ్చింది. ఈ నెల 17న తొలి విడతలో 10వేల సాచెట్లను, 17న రెండో విడత కింద మరో 10 సాచెట్లను డాక్టర్ రెడ్డీస్ మార్కెట్లోకి విడుదల చేసింది.

## కోవిడ్‌ను మోదీ సరిగా అర్థం చేసుకోలేదు: రాహుల్



న్యూఢిల్లీ,మే 23, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో కరోనా సెకెండ్ వేవ్ నడుస్తున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ విమర్శలు గుప్పించారు. మోదీ కానీ, కేంద్రం కానీ కోవిడ్ సమస్యను సరిగా అర్థం చేసుకోలేకపోయిందని అన్నారు. శుక్రవారంనాడిక్కడ వర్చువల్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో (మిగతా 2లో...)

## ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన మోదీ



న్యూఢిల్లీ,మే 23, ప్రజాపాలన ప్రతినిధి: 'యాస్' తుపాను బాధితులకు, ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రధాని తన సంతాపం తెలిపారు. ఈ ప్రకృతి వైపరీత్యంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. (మిగతా 2లో...)

## వైద్యం అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

## అల్లోపతి ఖరీదై పోగా.. ఆకు పసరు మందు వైపే మొగ్గు చూపుతున్న ప్రజలు

# ఊరూరా.. నాటు వైద్యులు..

(వెంకటస్వామి కామెర)

మంచిర్యాల, మే 23, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా కష్టకాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయి. మెరుగైన వైద్యం కోసం వెళితే ప్రైవేటు, కార్పోరేట్ వైద్యం చాలా ఖరీదచపోయింది. దీంతో అకు పసరు (నాటువైధ్యం) వైపు మొగ్గుచూపుతున్నారు. అభివృద్ధి చెందుతున్న సమాజంలో ఆధునిక వైద్య విజ్ఞాన శాస్త్రం కలిగి ఉన్నప్పటికీ ఆర్థిక సమస్యల ముందు ఆధునిక వైద్యం ఓడిపోతుంది. ఈ నేపథ్యంలో ఊరికోక ఆనందయ్యలు పుట్టుకొస్తున్నారు. వనమూలికలతో కొందరు, ఆకు పసరుతో మరికొందరు, ప్రతిఫలం ఆశించకుండా ప్రజలకు వైద్యం అందిస్తూ ఉంటే మూఢనమ్మకాలను బలంగా నమ్మతున్న ప్రజలు కరోనాకు జంతుబలులు ఇవ్వడం ,తాయత్తులు కట్టించుకోవడం, ఇంటి గోడలకు గో కరోనా అనే పోస్టర్లు అంటించుకుంటున్నారు.

### గుడ్డిగా నమ్మేదే నాటువైధ్యం..

ఏపుట్టలో ఎపాముందో పలాన వాళ్ళు మంచిగయ్యారట అనే గుడ్డిగా నమ్మి శాస్త్రీయంగా లేని వైధ్యమే నాటువైద్యం అని చెప్పుకోవచ్చు. ముఖ్యంగా ఫ్రీగా వైద్యం చేస్తున్నారు.





లాభాపేక్ష లేదు. అనువంశికంగా సాంప్రదాయ వైద్యాన్ని ప్రజలకు ఇస్తూ వస్తున్నారు. అని బలంగా నమ్మడం దీనికి ఆదారంగా చెప్పుకుంటారు. ఒక వైద్యాన్ని నమ్మడానికి, మందును తీసుకోవడానికి, ఆ మందును జబ్బుకు వాడాటానికి ప్రామాణికం ఇదేనా? కానే కాదు. భారతదేశంలో సాంప్రదాయ వైద్యమైనా? ఆధునిక వైద్యమైనా? ప్రజా బాహుళ్యం వాడేందుకు కొన్ని అనుమతులు తప్పనిసరి. సాంప్రదాయ వైద్యంలో ఆయుర్వేదం, సిద్ధ, యునాని, హెూమియో వంటి వైద్యాలున్నాయి. సిద్ధ వైద్యం గురించి మన దగ్గర పెద్దగా వినియోగం లేనప్పటికీ మిగతా సాంప్రదాయ వైద్యాలు నడుస్తున్నాయి. భారత ప్రభుత్వ ఆయుష్ విభాగానికి లోబడి ఈ నాలుగు వైద్యాలు, వాటికి సంబంధించిన అనుమతులు తీసుకుని ప్రజలకు వినియోగానికి రావాలి. ఈ నిబంధనలకు అనుగుణంగా లేనిది ఏదైనా నేరుగా వైద్యం అనడానికి వీలు లేదు. మందు అనటానికి అంతకంటే వీలులేదు. ఒకవేళ అనాలనిపిస్తే ఆయుష్ పరిధిలోని నిబంధనలు తప్పనిసరిగా పాటించి పర్మిషన్స్ తెచ్చుకోవాలి. అప్పుడు మాత్రమే దాన్ని మెడిసిన్స్ గా పరిగణిస్తారు. (మిగతా 2లో...)


స్నేహా
గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్
www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేద్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్దే అంబేద్కరిజం. అంబేద్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.
2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.
3.స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.
4.స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.
5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.
6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.
7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.
8. అంబేద్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రొడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.
10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.
11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.
12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.
14. అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.
15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్
www.bahujanabusinesspages.com www.bahujanabazar.in

# ఊరూరా.. నాటు వైద్యులు..

(మొదటి పేజీ తరువాయి)

**నాటు వైద్యానికి పెరిగిన ప్రచారం**

ఈ మధ్యకాలంలో నాటువైద్యులకు తెలుగు రాష్ట్రంలో సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇంతకుముందు గుట్టుగా కొనసాగిన ఈ నాటు వైద్యం ప్రస్తుతం ప్రచార జోరు కొనసాగుతుంది. ఎక్కువమంది ప్రజలు ఆసక్తి చూపడంతో చిన్నచిన్న రాజకీయ నాయకులు కూడా నాటువైద్యానికి సపోర్ట్ చేయడం దురదృష్టకరం.

మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజక వర్గంలోని మందమరి పాత బస్టాండ్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఒక రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి ఎలాంటి మాస్కులు ధరించి కుండా జ్వరం, దగ్గు తదితరాలకు వైద్యం చేయడం ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో హల్ చల్ చేసింది. పోలీసులు రంగంలోకి దిగి కట్టడి చేశారు. ఈ విధంగా అనేక మంది నాటు వైద్యులు తెపైకి వస్తున్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు పక్షవాతం , కామెర్లు, తిమ్మిర్లు తదితర జబ్బులకు నాటు వైద్యమే సరైన మందని నమ్ముతుంటారు. కరోనాకు సైతం ఇదే సరైన వైద్యం గా నమ్మడం కొసమెరుపు.

**శాస్త్రీయత అక్కరలేదా – సంప్రదాయం అంటే సరిపోతుందా..?**

భారతదేశంలో వైద్యం రెండు రకాలు. ఒకటి సాంప్రదాయ వైద్యం. రెండు అల్లోపతి. నాటు వైద్యానికి ఆయుష్ పర్మిషన్స్ లేదు. దాన్ని విశ్వసించడం లేదు. ఏ వైద్యమైనా ముందుగా డిఆర్డీవో (భారత రక్షణ పరిశోధన సంస్థ) అనుమతి తీసుకోవాలి. అ తర్వాత దానికి సంబంధించి ఫ్రీ ట్రయల్స్ ఉంటాయి. అవి కొన్ని నెలలు, సంవత్సరాలు పడతాయి. అంతా బాగుందనుకుంటేనే (ఐసీఎంఆర్ ) ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్స్ అనుమతులు ఇస్తుంది. కేంద్ర వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 1949 నుంచి ఐసీఎంఆర్ నడుస్తోంది. బయో మెడికల్ రీసెర్చ్‌కు సంబంధించి ఐసీఎంఆర్ చాలా పరిశోధనలు చేస్తోంది. వెస్ట్రన్ స్టడీన్ ఆధునికతతో కూడిన అప్రోచ్ ఒకవైపు నడుస్తుంటే మరోవైపు భారత్ ఆధునిక వైద్యంతో పాటు సాంప్రదాయ వైద్యాన్ని పాటిస్తోంది. ఎవరైనా ఫ్రీగా ఇస్తున్నాడంటే నమ్మేద్దామా? ఫ్రీగా ఇస్తే అది వైద్యం అవుతుందా? అజ్ఞానంతో కూడిన నమ్మకాన్ని విశ్వసిద్దామా? శాస్త్రీయతతో కూడిన అనుమతులతో కూడిన వైద్యాన్ని నమ్ముదావా? అనే చర్చ జరుగుతోంది. సంప్రదాయ వైద్యాన్ని భారత ప్రభుత్వం గుర్తించింది. సంప్రదాయ వైద్యాలైన ఆయుర్వేద, సిద్ధ, యునానీ, హోమియో, ఎలక్ట్రో హోమియోను ప్రోత్సహిస్తోంది. వాటికి కేంద్ర ఆయుష్ అనుమతి తప్పనిసరి. అసలు నాటు వైద్యాన్ని ఆయుష్ అనుమతించదు. సాంప్రదాయాన్ని నమ్మే ఆయుష్ అనుమతించని దాన్ని మనం గుడ్డిగా నమ్మి ఎలా ముందుకెళతాం. వాళ్లు ఫ్రీగా ఇస్తున్నారు. తగ్గిందనే ప్రచారంతో కూడిన నమ్మకం. ఈ క్రైటీరియాతో మనం ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటామా.. కొందరు నమ్మితే అది వైద్యం కిందకు రాదు. ఆ వైద్యానికి శాస్త్రీయత ఉండాలి. ఎంతో రీసెర్చ్ జరగాలి. ఇందుకు భారత్‌లో ఆయుష్ అనుమతులు ఉండాలి. అప్పుడు మాత్రమే దానికి శాస్త్రీయత, చట్టబద్ధత ఉంటోంది. అలాంటి వాటిని మాత్రమే మనం మందుల కింద కన్సిడర్ చేస్తాం. ప్రపంచ వ్యాప్తంగా అల్లోపతిలో చాలా పెద్ద రీసెర్స్ జరిగింది. మానవ శరీరానికి సంబంధించి అణువు అణువు శోధించి రోగాలకు సంబంధించిన మందులు కనిపెడుతున్నారు. ఇందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ అనుమతులు కావాల్సిందే. అనుమతులు లేనివి మందులు కావు.

**ప్రజారోగ్యంతో చెలగాటం**

బత్తిన సోదరుల 'చేప ప్రసాదం' విషయంలోనూ ఇదే రకమైన చర్చ జరిగింది. ఇది శాస్త్రీయంగా నిర్ధారణ కాకపోవడంతో సరైన అనుమతులు దక్కలేదు. ప్రజల్లో నమ్మకం కారణంగా 'ప్రసాదం'గా ప్రజలకు పంపిణీ చేసేందుకు మాత్రమే ప్రభుత్వాలు అనుమతిస్తున్నాయి. అజ్ఞానంతో కూడిన నమ్మకాన్ని మనం విశ్వసించ లేము. శాస్త్రీయ పరిశోధనలు లేని మందులను పంపిణీ చేయడమంటే ముమ్మాటికీ ప్రజారోగ్యంతో చలగాటం ఆడటమే. శాస్త్రీయ ఆధారాలు, అనుమతులు తప్పనిసరి. విజ్ఞులు, చదువుకున్న వారు గుడ్డిగా వైద్యాన్ని నమ్మేకన్నా..కాస్త ఆలస్యమైనా రీసెర్స్ తర్వాత వచ్చే అనుమతుల కోసం సహనంతో వేచి ఉండక తప్పదు.

**అల్లోపతి మాఫియా**

అల్లోపతి కరోనాకు సరైనా పరిష్కారం చూపలేదు. నిజమే. అందుకే ప్రజలు దిక్కులు చూస్తున్నారు. ప్లాస్మా థెరపీ మంచిదని చెప్పారు వైద్యులు. కారణం ఏదైనా ఆ తర్వాత కాదన్నారు. హైడ్రో క్లోరోఫిల్, యాంఫీ స్ప్రైర్ మందులు వాడమన్నారు. ఆ తర్వాత పక్కన పెట్టమన్నారు. రెండెసివిర్ విషయంలోనూ ఊగిసలాట నడుస్తోంది. కరోనా చికిత్సలో వాడిన మెడిసిన్స్ ఆపేసినప్పటికీ అనుమతి ఉన్న మందులే కాబట్టి ఇబ్బంది లేదు. ఇప్పుడు అల్లోపతి పేరుతో మాఫియా నడుస్తోంది. ఫార్మా, కార్పోరేట్ సంస్థలు, మరికొన్ని శక్తులు కలిసి పని చేస్తున్నాయి. దాన్ని మనం సమర్థించ లేము. దాన్ని అడ్డుకునేందుకు మన వంతు ప్రయత్నం చేయాలి. ఇప్పటికీ రోగం వస్తే వెంటనే మనం అల్లోపతి వైద్యం జోలికే పోతాం. అది మనం గుర్తించాలి. రీసెర్స్ చేసి నిర్ధారించిన మందులే మనం వేసుకుంటాం. అలాంటి వాటిని కాదని మిగతా దాన్ని నమ్మడం గుడ్డెద్దు చేలో పడ్డట్టే. కొండ నాలికకి మందు వేస్తే ఉన్న నాలిక ఊడినట్లే అనేది నిజం. ప్రజలు నాటువైద్యం పట్లా మొగ్గు చూపడానికి పాలకులే కారకులు.ముఖ్యంగా పాలకులు ప్రజా ఆరోగ్యం , వైద్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి. కరోనా కాలంలోనే కాదు ఎప్పుడూ పేదోడికి నాన్యమైన , మెరుగైన ఉచిత వైద్యం అందించాలి.


## ఆకలిని నివారించే బాధ్యత ప్రభుత్వాలదే:రాజలింగు మోతె డిమాండ్




మంచిర్యాల, మే 23, ప్రజాపాలన ప్రతినిధి:మంచిర్యాల జిల్లా రామకృష్ణపూర్ లో ఆరోగ్య హక్కు వేదిక కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ ఆకలి దినోత్సవం సందర్భంగా నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజలింగు మోతె మాట్లాడుతూ, కరోనా లాక్ డౌన్ కారణంగా ఆకలి సమస్య తీవ్రతరమైనదని ,ఈ ఆకలి నీ నిలువరించే బాధ్యత ప్రభుత్వాలపై వున్నదని లాక్ డౌన్ కారణంగా పేద ప్రజల జీవనోపాధి పై తీవ్ర ప్రభావం పడిందన్నారు.తద్వారా ఆహార భద్రత, పౌష్టికాహార లభ్యత ప్రశ్న గా మారాయన్నారు.వలస కార్మికుల సమస్య మరింత తీవ్ర సమస్యగా మారిందన్నారు. వీరి ఆకలిని తీర్చడానికి తగిన సదుపాయాలను ప్రభుత్వం వీ ఏర్పాటు చేయాలని అన్నారు.ఏ ఒక్కరూ ఆకలితో అలమటించకూడదాని.ప్రభుత్వ లక్ష్యం ఇదే కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నందిపాటి రాజు, రాష్ట్ర నాయకుడు ఆవుల రమేష్ పాల్గొన్నారని తెలిపారు.

## టీచింగ్ నాన్ టీచింగ్ సమస్యల పై ఓయూ వైస్ ఛాన్సలర్ కు బహిరంగ లేఖ

**–సాయిని ప్రసాద్ నేత పరిశోధక విద్యార్థి**



మంచిర్యాల, మే 23, ప్రజాపాలన ప్రతినిధి:ఇటీవల ఓయూ వైస్ ఛాన్సలర్ గా నియమించబడిన మాజీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్, పొలిటికల్ సైన్స్ ప్రొఫెసర్ డి. రవీందర్ ప్రసాద్ నేత హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. ప్రోఎం రవీందర్ నిబద్దత , సమర్ధత వల్లనే నేడు ఉన్నత పదవిని అలంకరించారని తెలిపారు. అయితే ఒక విద్యార్థి నాయకుడిగా విద్యార్థుల సమస్యలు , పరిశోధన ప్రోత్సహకాలను గూర్చి వీసీ ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. రానున్న విద్యాసంవత్సరంలో తరగతుల నిర్వహణ , ఓయూ లో ప్రధానంగా ఉన్న హాస్టల్ వసతి సమస్యల పరిష్కరానికి కృషి చేయాలనీ కోరారు. అలాగే ప్రధాన సమస్యగా ఉన్న పీహెడీ నోటిఫికేషన్ ను వెంటనే విడుదల చేయాలనీ పారదర్శకతగా పీహెడీ నియామకాలను చెపట్టాలని కోరారు. అలాగే టీచింగ్ నాన్ టీచింగ్ సమస్యల పైన కూడా ద్రుష్టి పెట్టాలని కోరుతూ భహిరంగ లేఖను రాయడం జరిగిందాని. త్వరలోనే సమస్యల పరిస్కారం జరుగుతుందని మళ్ళీ యూనివర్సిటీ అన్ని రంగాల్లో అగ్రగామిగా వెలుగొందుతుందని అభ్యున్నతి పరిశోధనలు జరిగి విప్లవాత్మక మార్పులు మొదలవుతాయని ఆశాభావం వ్యక్తపర్చారు. అలాగే విద్యార్థి మిత్రులకు కోవిద్ జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## బీజేపీలోకీ వెళ్తే.. సిరిసిల్లలో రెడీ!

(మొదటి పేజీ తరువాయి)

సారించినట్లు తెలుస్తోంది.దుబ్బాక ఎన్నికల్లో టీఆర్ఎస్ ఓటమి చవిచూసిన తరువాత మంత్రి కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకుల మధ్య నెలకొన్న అసంతృప్తిని తొలగించే దిశగా దిద్దుబాటు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ ప్రగతిభవన్‌లో మండలాల వారీగా సమావేశాలు నిర్వహించారు. ఆ సమావేశాల వల్ల పెద్దగా మార్పు వచ్చినట్లుగా కనిపించడం లేదు. ఇప్పటికి పలు కార్యక్రమాల్లో టీఆర్ఎస్ శ్రేణుల మధ్య విభేదాలు కనిపిస్తూనే ఉన్నాయి.

**ఈటల వైపు ఆసక్తి...**


మాజీ మంత్రి ఈటల రాజేందర్ బీజేపీ పార్టీలో చేరుతారనే ప్రచారం ముమ్మరంగా సాగడంతో పాటు పరిస్థితులు కూడా అలాగే కనిపిస్తున్నాయి. ఈటల బీజేపీలో చేరితే జిల్లా రాజకీయాల్లో కూడా మార్పులు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి టీఆర్ఎస్‌లో చేరిన వారిని పలకరించే వారే కరువయ్యారనే విమర్శలు ఉన్నాయి. దీంతో వలసవచ్చిన వారు సొంత గూటికి తిరిగి వెళ్లే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొన్న బీజేపీ నుంచి టీఆర్ఎస్‌లో చేరిన మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్ తిరిగి బీజేపీ గూటికి చేరారు. కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్‌లోకి చేరిన మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గుడ్ల మంజుల మళ్లీ కాంగ్రెస్‌లోకి వెళ్లారు.

గంభీరావుపేటకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం అతని తనయుడు సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులుతో పాటు పలువురు బీజేపీలో చేరారు. వేములవాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రమేష్‌బాబు అనుచరులు గా ఉన్నవారు టీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి వెళ్లారు. ఇంకా అనేక మంది టీఆర్ఎస్‌లో తమకు మంచి రోజులు రాకపోతాయా అనే అంతర్మథనంతో పనిచేస్తున్నారు. వీరందరూ మంత్రి ఈటల రాజేందర్‌తో సంబంధాలు ఉన్నవారే కావడంతో ఆయన బీజేపీలోకి వెళ్తే వారు కూడా వెళ్లే ఆలోచనలో ఉన్నట్లు చర్చ జరుగుతోంది. సిరిసిల్లలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు ఇప్పటికే ఈటలకు రహస్యంగా తమ సమ్మతిని తెలిపినట్లుగా ప్రచారం జరుగుతోంది.

**మంత్రితో పనిబడితే...**


సిరిసిల్ల జిల్లాలో ఎక్కువ మంది ప్రజాప్రతినిధులు, నాయకులు ఏదైనా మంత్రి కేటీఆర్‌తో పనిబడితే ఎలా అన్న ఒక్క కారణంతోనే పార్టీలో కొనసాగుతున్నట్లు గా చెప్పుకుంటున్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వస్త్ర పరిశ్రమ యజమానులు, టీఆర్ఎస్‌తో అనుబంధంతో ఉన్నారు. వ్యాపార రీత్యా ప్రభుత్వ అర్డర్ల కోసమైనా మంత్రితో సంబంధాలు చెడిపోకుండా జాగ్రత్త పడుతున్నట్లుగా చర్చించుకుంటున్నారు.

## 108 అంబులెన్స్ వాహనాలకు ఉచితంగా ఆక్సిజన్ రి ఫీలింగ్



మంచిర్యాల, మే 23, ప్రజాపాలన ప్రతినిధి:మంచిర్యాల జిల్లాలో 14 అంబులెన్సులు అత్యవసర సేవలు అందిస్తున్నాయి ప్రతిరోజు గ్రామీణ, పట్టణ ప్రాంతాలనుండి కరోనా బాధితులను అనుమానితులను కేసులు పెరగడంతో ఐ సొల్యూషన్ సెంటర్లను ఆస్పత్రులకు తరలించే 108 వాహనాలకు ఆక్సిజన్ సమస్య రావడం జరిగింది అని తెలుసుకొని ప్రతి రోజు జిల్లాలోని కొన్ని 108 వాహనాలు హైదరాబాద్ లోని ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రులకు కరోనా బాధితులకు తరలించే సమయంలో ఆక్సిజన్ సమస్య తీవ్రంగా మారింది. ఈ విషయం తెలిసిన మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వాయుపుత్ర గ్యాస్ మెడికల్ ఏజెన్సీ నిర్వాహకులు పి వెంకటేష్ జిల్లాలోని అన్ని 108 వాహనాలకు ఉచితంగా ఆక్సిజన్ రీఫిలింగ్ ఇవ్వడానికి మానవత్వంతో ముందుకు వచ్చారు.ఈ మేరకు వాయుపుత్ర గ్యాస్ మెడికల్ ఏజెన్సీ నిర్వాహకులు వెంకటేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆక్సిజన్ తీవ్ర కొరత ఉందని అయినా మా ఏజెన్సీ తరఫునుండి కోవిడ్–19 అయ్యేవరకు జిల్లాలోని అన్ని 108 అంబులెన్స్ వాహనాలకు ఉచితంగా ఆక్సిజన్ రీఫిల్లింగ్ అందిస్తామని అదిలాబాద్ ఉమ్మడి జిల్లా 108 అంబులెన్స్ వాహనాల ప్రోగ్రాం మేనేజర్ విజయ్ కుమార్ మంచిర్యాల జిల్లా 108 కార్యనిర్వహ ణాధికారి కొండలరావు సమాచారం అందించారు ఈ మేరకు జిల్లాలోని పలు 108 అంబులెన్స్ వాహనాల కు శుక్రవారం రోజున ఆక్సిజన్ రీఫిలింగ్ చేశారు ఈ కార్యక్రమంలో మంచిర్యాల నస్పూర్ కోటపల్లి జైపూర్ 108 అంబులెన్స్ వాహనాల సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

# లాక్ డౌన్ నిబంధనలు ఉల్లంగించిన జులాయిలు



బెల్లంపల్లి, మే 23, ప్రజాపాలన ప్రతినిధి:ప్రభుత్వం విధించిన లాక్ డౌన్ సమయంలో నిబంధనలు ఉల్లంఘించి రోడ్లపై తిరుగుతున్న జులాయిలకు మంచిర్యాల జిల్లా తాండూర్ పోలీసులు జలక్ ఇచ్చారు. శుక్రవారం ఉదయం పది గంటల తర్వాత అకారణంగా తాండూర్ లోని చెక్ పోస్ట్, అశోక్ నగర్, బారేవాడ, బోయవాడ ఏరియాలో రోడ్లపై తిరుగుతూ, క్రికెట్ ఆడిన పదిమంది యువకులను, అదుపులోకి తీసుకొని వ్యాన్ లో కోవిడ్ ఐసోలేషన్ సెంటర్ కు తరలించడం తో జులాయిలు ఒక్కసారిగా హడలిపోయారు. ఈ సందర్భంగా తాండూర్ సిఐ బాబురావు మాట్లాడుతూ కరోనా కట్టడి కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న లాక్ డౌన్ను కొంతమంది యువకులు ఆకారనంగా రోడ్లపై తిరుగుతు లాక్ డౌన్ నిబంధనలు ఉల్లంఘించడం తో వారికి కౌన్సిలింగ్ నిర్వహించి అనంతరం బెల్లంపల్లి ఐసోలేషన్ సెంటర్ కు తరలించడం జరిగిందని సిఐ తెలిపారు. కరోనా వస్తే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థమయ్యే విధంగా వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని కరోన పాజిటివ్ వచ్చినవారు ఇంట్లో గానీ ఐసోలేషన్ సెంటర్ లోగాని ఉండాలని జనం మధ్యలో తిరిగితే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ ఎస్ ఐ కిరణ్ కుమార్, ప్రొబేషన్ ఎస్ ఐ మహేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన మోదీ

(మొదటి పేజీ తరువాయి)

తీవ్రంగా గాయపడిన వారికి 50,000 సహాయాన్ని ప్రకటించారు. ప్రధాని కార్యాలయం (పీఎంఓ) ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపింది. ఈ కష్టకాలంలో రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి కేంద్రం పనిచేస్తుందని, అన్నివిధాలుగా ఆదుకుంటుందని ఒడిశా, పశ్చిమబెంగాల్, జార?ండ్ ప్రభుత్వాలకు ప్రధాని భరోసా ఇచ్చారని తెలిపింది. నష్టం అంచనాకు, తదుపరి సాయం అందించేదుకు వీలుగా ఇంటర్ మినిస్టీరిల్ టీమ్స్ కూడా ఆయా రాష్ట్రాల్లో పర్యటిస్తాయని ప్రధాని హామీ ఇచ్చారని పీఎంఓ పేర్కొంది.'యాస్' తుపానుతో కలిగిన నష్టాన్ని సమీక్షించి, స్వయంగా అంచనా వేసేందుకు ప్రధాని మోదీ శుక్రవారంనాడు ఒడిశా, పశ్చిమబెంగాల్‌లో పర్యటన సాగిస్తున్నారు. బెంగాల్, ఒడిశా ప్రభుత్వాలతో పరిస్థితిని మోదీ సమీక్షించారు. ఒడిశాలోని తుపాను బాధిత ప్రాంతాలైన భద్రక్, బలేశ్వర్ జిల్లాల్లోనూ, పశ్చిమబెంగాల్‌లోని పూర్బ మేదినీ పూర్‌లోనూ ప్రధాని ఏరియల్ సర్వే జరపనున్నట్టు పీఎంఓ తెలిపింది.

## కోవిడ్‌ను మోదీ సరిగా అర్థం చేసుకోలేదు: రాహుల్

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ మాట్లాడుతూ, కోవిడ్ కేవలం ఒక డిసీజ్ మాత్రమే కాదని, విస్తరిస్తున్న వ్యాధి అని, దానికి తగినంత సమయం, అవకాశం ఇస్తే మృత్యుఘంటికలు మోగిస్తుందని అన్నారు. వ్యాక్సిన్స్ వ్యూహాన్ని కేంద్ర సరిగా అమలు చేయకుంటే ఇండియా అనేక కోవిడ్ వేవ్‌లను చవిచూడాల్సి వస్తుందని పేర్కొన్నారు."కరోనా వైరస్‌పై పోరాటంలో లాక్‌డౌన్ ఉపకరిస్తుంది. అయితే లాక్‌డౌన్, సామాజిక దూరం పాటించడం, మాస్క్‌లు ధరించడం అనేవి కోవిడ్‌పై పోరాటంలో తాత్కాలిక వ్యూహాలు మాత్రమే. దేశం నుంచి కరోనాను తరిమికొట్టాలంటే ప్రజలందరికీ వ్యాక్సిన్ ఇవ్వడమే ఏకైక మార్గం" అని రాహుల్ అన్నారు. కోవిడ్ వైరస్ మ్యుటేట్‌కు అవకాశం ఇవ్వకుండా సక్రమంగా వ్యాక్సినేషన్ స్ట్రాటజీ అమలు చేయాలని, అలా కాని పక్షంలో మూడు, నాలుగు, చాలా వేవ్‌లు దేశం ఎదుర్కోవలసి వస్తుందని చెప్పారు.

**మరణాలపై అబద్ధపు లెక్కలు..**

ఇండియాలో అనేక మరణాలు చోటుచోవడానికి కేంద్రం, ప్రధాని మోదీ నేరుగా బాధ్యులని రాహుల్ ఘాటుగా ఆరోపించారు. ఇండియాలో కోవిడ్ సెకెండ్ వేవ్ వెనుక ప్రధాని 'నాటకమే' కారణమని, కోవిడ్‌ను ఆయన సరిగా ఆర్థం చేసుకోలేదని అన్నారు. ప్రభుత్వం చెబుతున్న మరణాల రేటు పూర్తిగా అబద్ధమని, ప్రభుత్వం వాస్తవాలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధానిని ఈవెంట్ మేనేజర్‌గా రాహుల్ పేర్కొన్నారు. "కోవిడ్ వ్యూహాన్ని ప్రధాని సరిగ్గా అవగాహన చేసుకోలేదు. ఆయనకు ప్రతీదీ ఒక ఈవెంటే" అని ఆయన విమర్శించారు.


## కళాకారుల పెన్షన్ పెంపు పట్ల హర్షం

**ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన ముల్లంగి గాబ్రియేల్**



మే 23, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర వృద్ధ కళాకారుల పెన్షన్ 1500 నుండి 3016 పెంపొందించి వృద్ధ కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపిన ఇటువంటి గౌరవ శ్రీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి సంస్కృతిక సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి గారికి సంస్కృతిక శాఖ మంత్రి వర్యులు శ్రీనివాస్ గౌడ్ గారికి తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్మన్ బీ శివ కుమార్ గారికి, శ్రీ రామచంద్ర రావు గారికి శ్రీ పుతుంభకా కృష్ణ ప్రసాద్ గారికి.. ఏ ర్రుపాలెం మండల రంగస్థల కళాకారులుకృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పాలెం మండలం కళాకారుల అధ్యక్షుడు గాబ్రియేల్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో రంగస్థల కళాకారులు ప్రత్యేక పాత్ర ఉందని, పేద కళాకారులు కెసిఆర్ పెద్దన్న పాత్ర వహిస్తారని, అర్హులైన ప్రతి ఒక్క రంగస్థల కళాకారులు కి పెన్షన్ అందేలా చూస్తామని, రంగస్థల కళాకారులు పెన్షన్ పెంచినందుకు కురాష్ట్రముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ కి, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి,జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పెన్షన్ మంజూరు కి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు ప్రత్యేక కృషితో మధిర కళాకారుల పెన్షన్ మంజూరైనట్లు ఆయన తెలిపారు.ఉపాధ్యక్షులు"వేల్పుల మహంత్ బాబు %%.రాజేశ్వరరావు %ఖ%. నాగేశ్వరరావు %+%. సంగయ్య %జఎ%. లక్ష్మణా చారి షేక్ కరీం %ూ%. పుల్లయ్య %ూ%. గురవారెడ్డి %వీ%. యాకోబు %చీ%. పురుషోత్తం ఇప్పటికైనా పెన్షన్ రెట్టింపు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.....

## కరోనా సోకిన మహిళ మృతదేహానికి సర్పంచ్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు



జన్నారం, మే 23, ప్రజాపాలన ప్రతినిధి:జన్నారం మండలం లోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కుకటికరి దుర్గమ్మ ( 68) అనే మహిళా కరోనా వైరస్ సోకి శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందగా ఆ గ్రామ సర్పంచ్ జాడి గంగాధర్ దగ్గర ఉండి అంతిమ సంస్కారాలు పూర్తి చేయించారు. మృతురాలు దుర్గమ్మ కు గత వారం రోజుల క్రితం కరోనా సోకింది.దింతో హొమ్ హొంక్వారెంటెం లో ఉంటూ చికిత్స తీసుకుంటోంది. ఐనప్పటికీ ఈ క్రమంలో ఆరోగ్య పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందింది. ఐతే మృతదేహాన్ని తాకడానికి గానీ , అంతిమసంస్కారాలు జరుపుటకు కుటుంబసభ్యులు భయపడుతున్నా సందర్భంలో సర్పంచ్ జాడి గంగాధర్ మృతురాలు కుటుంబ సభ్యులకు మనో ధైర్యం నింపారు. ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పిపిఇ కిట్లు తెప్పించి దగ్గర ఉండి గ్రామ పంచాయతీ కి కేటాయించిన ట్రాక్టర్ లో మృతదేహాన్ని తరలించారు. ఐతే ఇదే గ్రమపంచాయతీ వార్డు సభ్యులు సిందం చంద్రయ్య ట్రాక్టర్ నడుపుతూ అంతిమ యాత్ర లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు కరోనా నిబంధనలు పాటించి శవయాత్రలో పాల్గొన్నారు. మృతదేహాన్ని హిందూ మత సంప్రదాయం ప్రకారం కననం చేశారు.

## అసత్య ఆరోపణలకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ దిష్టిబొమ్మ దగ్ధం



మేడిపల్లి, మే28 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పై అసత్య ఆరోపణలకు నిరసనగా రామంతాపూర్ పబ్లిక్ స్కూల్ చౌరస్తాలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం రవి కుమార్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా గడ్డం రవి కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేయడం బిజెపి నాయకులు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు సంపత్ రావు, కృష్ణా రెడ్డి ,గోపాల్ రెడ్డి, సూరం శంకర్ ,జెసిబి రాజు, శ్రీధర్, లింగ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి:బీజేపీ




జగిత్యాల, మే 28 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా బీజేపీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండ పోయిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై బిజెపి నాయకులు విరుచుకుపడ్డారు. రాయికల్ మండలంలో అత్యాచారానికి గురైన నిరుపేద మైనర్ బాలికపై పలుమార్లు అత్యాచారం గర్భవతిని చేసి తప్పించుకుతిరుగుతున్న వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి భూమి రమణ కుమార్ డిమాండ్ చేశారు. బాలిక కుటుంబ ఆర్థిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని కోరికలు తీర్చుకోని బాలికను గర్భవతిని చేసిన కూడ జిల్లాలో మహిళలు ఉన్నతమైన పదవుల్లో ఉండి కూడ తోటి మహిళకు అన్యాయం జరిగిన కూడ పట్టించుకోకుండ ఉంటున్నారంటే మహిళా వ్యవస్థ ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని రమణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఠాకూర్ పవన్ సింగ్ గోలి మాల్లారెడ్డి కోలడి కొండల్ రావు ఠాకూర్ తిరుపతి సింగ్ పాల్గొన్నారు.

## సూపర్ స్ప్రెడర్ గా ఉన్న వారికి కరోనా వ్యాక్సినేషన్



మల్లాపూర్, మే 28 ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు సూపర్ స్ప్రెడర్ ఉన్న పాత్రికేయులు, రేషన్ డీలర్లు, పెట్రోల్ బంక్ మరియు ఎల్పీజీ గ్యాస్ నందు పని చేయు వారు మరియు ఫర్టిలైసెర్స్ నందు పని చేయు వారికి కరోనా వ్యాక్సిన్ వేయాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా మల్లాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం సూపర్ స్ప్రెడర్ ఉన్న వారికి వ్యాక్సినేషన్ రెవెన్యూ డివిజనల్ అధికారి వినోద్ కుమార్, తహశీల్దార్ రవీందర్, ఎంపిడివో రాజశ్రీనివాస్, వైద్యాధికారి రాకేష్, ఎంపీపీ కాటిపెల్లి సరోజన అద్దిరెడ్డి, జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదటి వ్యాక్సిన్ మల్లాపూర్ మండల సాక్షి పత్రిక పాత్రికేయులు తోకల పవనకుమార్ కు వేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఏఎన్ ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్నేహితుని కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం



జిన్నారం, మే 23, ప్రజాపాలన ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా జిన్నారం గ్రామానికి చెందిన క్రీ,శే.భోగ వెంకటేష్,కవితల కూతురు శ్రావణి వివాహానికి సుమారు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన భోగ వెంకటేష్ చిన్ననాటి స్నేహితులు, పదవ తరగతి బ్యాచ్ మెంట్స్ సింహారెడ్డి,బూరెడ్డి గారి భోజిరెడ్డి తదితరులు, ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన భోగ వెంకటేష్ కుటుంబ సభ్యులు.


## బలదూర్ గా బయటకు వస్తే బండి సీజే:ఎస్సై సతీష కుమార్



మధిర ప్రజా పాలన ప్రతినిధి 28వ తేదీమధిర మున్సిపాలిటీ పరిధిఅత్యవసరమైతే తప్ప అనవసరంగా బయటకు రావద్దుకఠినతరంగా లాక్ డౌన్ నిబంధనలు అమలు చేస్తున్న టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్కరోనా మహమ్మారిని నియంత్రించే క్రమంలో ప్రభుత్వం విధించిన నిబంధనలను అతిక్రమించి బలదూర్ గా బయటకు వస్తే బండి సీజ్ చేయడం జరుగుతుందని మధిర టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ పేర్కొన్నారు. మధిర పట్టణంలో అంబేద్కర్ సెంటర్లో లాక్ డౌన్ నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నారు. అత్యవసరమైతే తప్ప ఎవరూ కూడా అనవసరంగా బయటకు వచ్చి ఇబ్బంది పడొద్దు అని వారు సూచించారు. ప్రతి ఒక్కరూ మాస్కు ధరించి భౌతిక దూరం పాటించాలని, లాక్ డౌన్ నిబంధనలకు ప్రజలు సహకరించాలని ఎస్సై సతీష్ కుమార్ కోరారు.

# కళాకారుల పెన్షన్ పెంపు పట్ల హర్షం

**ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన పుతుంబాక కృష్ణ ప్రసాద్**



మధిర, మే 23, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర వృద్ధ కళాకారుల పెన్షన్ 1500 నుండి 3016 పెంపొందించి వృద్ధ కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపిన ఇటువంటి గౌరవ శ్రీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి సంస్కృతిక సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి గారికి సంస్కృతిక శాఖ మంత్రి వర్యులు శ్రీనివాస్ గౌడ్ గారికి తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్మన్ బీ శివ కుమార్ గారికి, శ్రీ రామచంద్ర రావు గారికి శ్రీ పుతుంభకా కృష్ణ ప్రసాద్ గారికి.మధిర మండల రంగస్థల కళాకారులుకృతజ్ఞతలు తెలిపారురంగస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షులు పుతుంబాక శ్రీ కృష్ణ ప్రసాద్ కృషితోనే మధిర కళాకారుల పెన్షన్ లు మంజూరయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా పుతుంబాక శ్రీ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో రంగస్థల కళాకారులు ప్రత్యేక పాత్ర ఉందని, పేద కళాకారులు కెసిఆర్ పెద్దన్న పాత్ర వహిస్తారని, అర్హులైన ప్రతి ఒక్క రంగస్థల కళాకారులు కి పెన్షన్ అందేలా చూస్తామని, రంగస్థల కళాకారులు పెన్షన్ పెంచినందుకు కురాష్ట్రముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ కి, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి,జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పెన్షన్ మంజూరు కి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు ప్రత్యేక కృషితో మధిర కళాకారుల పెన్షన్ మంజూరైనట్లు ఆయన తెలిపారు.

## సూపర్ స్ప్రెడర్ టీకాలు ప్రారంభించిన మంత్రి

బాలపూర్,మే 23, ప్రజాపాలన ప్రతినిధి:రంగారెడ్డి జిల్లాలో సైతం కరోనా మహమ్మారి వైరస్ కేసులు తగ్గుముఖం పడుతున్నాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాలాపూర్ జిల్లా ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సూపర్ స్ప్రెడర్ టీకాల కార్యక్రమాలను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ తో కలసి తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఫ్రంట్లైన్ వారియర్స్ గా పాత్రికేయులకు ఏర్పాటుచేసిన వ్యాక్సినేషన్ కేంద్రాలను శుక్రవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...... జిల్లాలో దాదాపు 1000 మంది వరకు వ్యాక్సినేషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఫ్రంట్ లైన్ వారియర్స్ అయినటువంటి పాత్రికేయులకు అదేవిధంగా రేషన్ డీలర్లు, పెట్రోల్ పంపుల సిబ్బంది, ఫర్టిలైజర్స్, ఇతర దుకాణాలు దారులు వీధి వ్యాపారాలకు, వ్యాక్సినేషన్ అందజేశారు. జిల్లాలో మొత్తం 28 కేంద్రాలు ఏర్పాటు చేశామని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో తెలంగాణ తోపాటు రంగారెడ్డి జిల్లాలో సైతం కరోనా కేసులు తగ్గుముఖం పడుతున్నాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్ లు, చిగురింత పారిజాత నరసింహారెడ్డి, దుర్గ దీప్ లాల్ చౌవాన్, డిప్యూటీ మేయర్ లు ఇబ్రమ్ శేఖర్ , తీగల విక్రమ్ రెడ్డి, బడంగ్ పేట్ కార్పొరేషన్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, బాలపూర్ మండలం ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, బాలపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీనివాస్, సిహెచ్ఓ నర్సింగ్ రావు, వైద్య శాఖ అధికారులు, వారి సిబ్బంది, కార్పొరేషన్ టిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి, కార్పొరేషన్ల కార్పొరేటర్లు వంగెటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, ఎర్ర మహేశ్వరి జై హింద్, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, తోట శ్రీధర్ రెడ్డి, దడిగ శంకర్, మాధురి వీర కర్ణ రెడ్డి, ముత్యాల లలితా కృష్ణ , పెద్దబావి సుదర్శన్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అభిమానులు కార్యకర్తలు యువకులు జర్నలిస్టులు ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సౌకర్యార్థం వంతెన నిర్మాణం

**ఎమ్మెల్యే కందాళ కృషి తో వంతెన మంజూరు. సర్పంచ్ గండు సతీష్..**



పాలేరు, మే 23, ప్రజాపాలన ప్రతినిధి:ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని అమ్మ గూడెం గ్రామం వద్ద రైతుల సౌకర్యార్థం కోసం వంతెన నిర్మించినున్నట్లు తెలిపారు. మండలంలోని అమ్మగూడెం గ్రామం వద్ద నందిగామ బ్రాంచి కెనాల్ పై నూతనంగా రూ. 70 లక్షలతో నిర్మించనున్న వంతెన కు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి చొరవతో ఎన్నెస్పీ కెనాల్ పై వంతెన మంజూరు చేసినట్లు తెలిపారు. రైతులు, ప్రజల సౌకర్యార్థ్యం వంతెన కు ఎమ్మెల్యే తీవ్రంగా కృషి చేసినట్లు తెలిపారు. శిథిలావస్థలో ఉన్న వంతెన స్థానంలో నూతనంగా నిర్మించనున్నట్లు తెలిపారు ఇరుకు, శిథిలావస్థలో ఉన్న వంతెన ను తొలిగించి కొత్తగా వంతెన నిర్మించాలని ప్రజలు కోరటంతో ఎమ్మెల్యే స్పందించారని తెలిపారు. అభివృద్దే ప్రధాన లక్ష్యంగా ఎమ్మెల్యే కందాళ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. పాలేరు అభివృద్ధి లో చెరగని ముద్ర వేసుకుంటున్నారని తెలిపారు. కరోనా లాంటి విపత్తు సమయంలో సొంత ఖర్చులతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తున్న కందాళ లాంటి నేతలు మనకు కూసుమంచి ఎంపీపీ శ్రీనివాస్ రావు జక్కేపల్లి సోసైటీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, అమ్మగూడెం పంచాయతీ సర్పంచ్ గండు సతీష్, మాజీ సర్పంచ్ గండు జానయ్య, సుంకర నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులను ఫ్రంట్ లైన్ వారియర్స్ గా గుర్తించాలి

కుకట్ పల్లి :(ప్రజాపాలన)కరోనా నియంత్రణలో అత్యధికంగా ప్రాణాలు పోగొట్టుకుంటున్న జర్నలిస్టులను ప్రభుత్వం ఫ్రంట్ లైన్ వారియర్స్ గా గుర్తించకుండా కేవలంసూపర్ స్ప్రెడ్డర్లుగా ప్రకటించడం బాధాకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య లు ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జర్నలిస్టులను ఫ్రంట్ లైన్ వారియర్లుగా గుర్తించి కరోనాతో మరణించిన జర్నలిస్టులందరికీ అధికారికంగా సంతాపం తెలియజేస్తూ...వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అనేక కొర్రీలు పెట్టి రెండు లక్షలు ఇవ్వడం కాకుండా ఒక్కో కుటుంబానికి కనీసం10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని వారు కోరారు. అదేవిధంగా జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు కోవిడ్ వ్యాక్సిన్ ఇవ్వాలని, ప్రత్యేక బీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కరోనా బారినపడి చికిత్స పొందుతున్న వారికి,పొందిన వారికి కంటితుడుపు చర్యగా కేవలం పది, ఇరువై వేలు ఇవ్వడం కాకుండా వైద్యానికి అయిన ఖర్చులన్నీ పూర్తిగా ప్రభుత్వమే భరించాలని, గ్రామీణ జరలిస్టులకు గడచిన 15 నెలల కరోనా కాలానికి నెలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు కరోనా భృతి కింద చెల్లించాలని కోరారు. కరోనా బాధిత జర్నలిస్టులకు యాజమాన్యాల నుంచి కూడా సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఇవేమీ చేయకుండా జర్నలిస్టులను సూపర్ స్ప్రెడ్డర్లుగా ప్రకటించడం ద్వారా అవమానించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. జర్నలిస్టులు సూపర్ స్ప్రెదర్లు కాదని, ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సమాచారాన్ని అందిస్తూ అత్యధిక రిస్క్ లో ఉన్న ఫ్రంట్ లైన్ వారియర్స్ అని అన్నారు. ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం పట్ల ఏమాత్రం నమ్మకం, జర్నలిస్టుల పట్ల గౌరవం వున్నా... వెంటనే సూపర్ స్ప్రెడర్లనే పదాన్ని వెనక్కి తీసుకుని ఫ్రంట్ లైన్ వారియర్స్ గా ప్రకటించి జీవో జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

పబ్లిక్ హెల్త్ డెరైక్టర్ ను కలిసిన ఫెడరేషన్ నేతలు

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య లు గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రజారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావును కలిశారు. జర్నలిస్టులను ఫ్రంట్ లైన్ వారియర్స్ గా గుర్తించి జీవో జారీ చేయాలని కోరారు.

## మండలంలో 19 కరోనా పాజిటివ్ కేసులు

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని వలిగొండ,వర్కట్ పల్లి,వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో శుక్రవారం 68 మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో 19 మందికి పాజిటివ్ నిర్దారణ అయిందని,వారికి కరోనా పట్ల తీసుకోవాలిసిన జాగ్రత్తలు తెలిపి,వారిని హోమ్ క్వారెంటైన్ చేశామని డాక్టర్లు సుమన్ కళ్యాణ్,కిరణ్ కుమార్,స్వామి లు తెలిపారు.

## రాళ్లకత్వ గ్రామంలో పర్యటించిన జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ ప్రభాకర్



జిన్నారం మండలంలోని రాళ్ల కత్వ గ్రామంలో పర్యటించారు ఈ సందర్భంగా జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ ప్రభాకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, అలాగే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదన ఆదేశానుసారం రాళ్ల కత్వ గ్రామంలో సుమారు 4 లక్షల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ అభివృద్ధి పనులకై రాష్ట్ర ప్రభుత్వ పతిపాదనల కోరకు పర్యటించమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి స్వాతి ప్రభాకర్ రెడ్డి,పి ఎ సి ఎస్ చైర్మన్ గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ జింక పాండు వార్డు సభ్యులు పల్లవి అంజి గౌడ్,సుధాకర్ యాదవ్,కృష్ణ గౌడ్,శాంత వర్మరెడ్డి, ఆది రామకృష్ణ,సాయిగౌడ్,అనిల్ గౌడ్, సత్యనారాయణ,మల్లేష్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.


## రూ 42 వేల విలువైన నిషేధిత గుట్కాలు స్వాధీనం

మధిర ప్రజా పాలన ప్రతినిధి 28వ తేదీఆత్కూరు గ్రామంలో తనిఖీలు నిర్వహించిన టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ మధిర మండలంపరిధిలోని ఆత్కూరు గ్రామంలో అక్రమంగా నిలువ ఉంచిన నిషేధిత గుట్కా లను శుక్రవారం మధిర పట్టణ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి ఆత్కూరు గ్రామంలో దూదేకుల జాన్ బాబు అనే వ్యక్తి ఇంట్లో నిషేధిత ఖైని గుట్కాలు ఉన్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పట్టణ ఎస్ఐ సోమ సతీష్ కుమార్ సిబ్బందితో కలిసి సదరు వ్యక్తి ఇంట్లో తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా సుమారు 42 వేల రూపాయల విలువైన గుట్కా ప్యాకెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు నిందితుడు జాన్ బాబు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు ఈ తనిఖీ ఈ ప్రక్రియలో కానిస్టేబుల్ లు వెంకటేశ్వరరావు రామారావు పాల్గొన్నారు.

## సూపర్ స్ప్రెడర్స్ కు కరోనా టీకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి కార్పొరేటర్లు




మేడిపల్లి, మే28 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్ స్ప్రెడర్స్ కు కరోనా టీకాలను ఉప్పల్ డివిజన్లో ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో, రామంతపూర్ డివిజన్లో గాంధీనగర్ నూతన మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్లో స్థానిక కార్పొరేటర్ లతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి సూపర్ స్ప్రెడర్స్ కు కరోనా టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ కరోనా టీకాను వేయించుకోవాలని ఎమ్మెల్యే, కార్పొరేటర్లు సూచించారు.ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీవో రవి, ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌందర్య లత, భోగ ప్రకాష్ , వైద్య ,మున్సిపల్ సిబ్బంది, కార్పొరేటర్లు రజిత పరమేశ్వర్రెడ్డి, శ్రీవాణి వెంకట్రావు,గీత ప్రవీణ్ ముదిరాజ్, చేతన హరీష్, మాజీ కార్పొరేటర్ గంధంజ్యోత్స్న నాగేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు గడ్డం రవి కుమార్, గరిక సుధాకర్, వనం పల్లి గోపాల్ రెడ్డి ,తిప్పని సంపత్ ,కృష్ణారెడ్డి , సంపత్ రావు ,వినీష్ రెడ్డి, జెసిబి రాజు, అద్వైత్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




Continue Page No. 2

ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 29, మే 2021

# సమర్థ పాలనే ఒక సంజీవని

ఈఏడాది జనవరి మధ్యనాళ్ళలో అమెరికాలో రోజుకు సగటున రెండు లక్షల మంది కొవిడ్%--%19 బారిన పడుతుండేవారు. అదే నెల 20వ తేదీన జో బైడెన్ అమెరికా అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టారు. ఫిబ్రవరి మొదటి పక్షం ముగిసే లోగానే అమెరికాలో దినసరి సగటు కొవిడ్ కేసుల సంఖ్య యాభై వేలకు తగ్గిపోయింది. పెరుగుట విరుగుట కొరకే అనే నానుడిని బట్టి కొవిడ్ ప్రభంజనం అత్యుగ్రస్థాయికి చేరినందునే తగ్గిపోయిందని మీరు వాదించవచ్చు. అయితే కొత్త అధ్యక్షుడి వల్ల కొవిడ్ కట్టడి సమర్థవంతంగా అమలయిందన్నది ఒక వాస్తవం. కరోనా లాంటి విపత్తును నియంత్రించడంలో పాలనా దక్షత అనేది చాలా చాలా ముఖ్యం. ఈ యథార్థాన్నే అమెరికా రుజువు చేసింది. మహమ్మారి వ్యాప్తికి సంబంధించిన వైజ్ఞానిక సమాచారాన్ని పదవీ విరమణ చేసిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పూర్తిగా ఉపేక్షించారు. శాస్త్రవేత్తల సలహాలను గేలి చేశారు. బహిరంగ సభల నిర్వహణపై ఆంక్షల విధింపునకు అంగీకరించలేదు. మాస్క్ ధరించి తీరాలని నిర్దేశించేందుకు నిరాకరించారు. జో బైడెన్ రాకతో పరిస్థితులు మారిపోయాయి. ఆయన స్వయంగా మాస్క్ ధరించారు. అమెరికా ప్రజలూ ఆయన్ని అనుసరించారు. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని బైడెన్ వేగవంతం చేశారు. ఈ నెల 11 నాటికి అమెరికా జనాభాలో 36 శాతం మందికి టీకాలు వేశారు. వచ్చే జూలైలోగా ప్రతి ఒక్కరికీ టీకా రెండు డోసులూ వేయడం పూర్తవుతుందని అంచనా. ప్రజారోగ్య సదుపాయాలను గణనీయంగా మెరుగుపరిచేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించి, అమలుకు పూనుకున్నారు. ఆర్థికవ్యవస్థలో సకల కార్యకలాపాలు పునఃప్రారంభమయ్యాయి. ప్రజల శ్రేయస్సును పరిరక్షించేందుకు ప్రతి రంగానికి ఆర్థిక ఉద్దీపనలు సమకూర్చారు. మరి మనదేశంలో జరిగిందేమిటి? జరుగుతున్నదేమిటి?

నేనీ వ్యాసాన్ని రాస్తున్న వేళ కూడా కొవిడ్ రోగులను ఆసుపత్రులకు తీసుకువెళుతున్న వాహనాల కూతలు ఇంకా భీకరంగా వినబడుతూనే ఉన్నాయి. నా చుట్టూ ఉన్న ఎన్నో కుటుంబాలు వైరస్ తాకిడికి విధ్వంసమవుతున్నాయి. ప్రతి రోజూ ఒక కొత్త భీతి ఆవహిస్తోంది. ఆసుపత్రులలో ఆక్సిజన్ సరఫరా కొరవడడంతో రోగులు ఎలా హృదయవిదారకంగా మరణిస్తున్నారో చూస్తూనే ఉన్నాం. మృతదేహాలతో కిక్కిరిసిపోయిన శ్మశానాలలో తమ ఆత్మీయులకు స్వయంగా అంతిమ సంస్కారాలు నిర్వహించలేకపోవడం గురించి బంధుమిత్రుల ఆవేదనను వింటున్నాం. అన్నిటికీ మించి, గంగానదిలో మృతదేహాలు కొట్టుకుపోవడం ఎంత భయానక దృశ్యం! గంగమ్మ మృతదేహాలను మోయడమేమిటి? అసంఖ్యాకులు చనిపోవడం, అందరినీ దహనం లేదా ఖననం చేసేందుకు స్థలం లేకపోవడం వల్లే కాదూ ఆ బీభత్సం! కళ్ల ముందు కన్పిస్తున్న మానవ దుఃఖం, అది పురిగొల్పుతున్న వేదనామయ భావ చిత్రాలను మనం ఎప్పటికైనా మరచిపోగలమా?

సరే, మహమ్మారిని మనం అధిగమిస్తాం. కరోనా వైరస్‌ను నియంత్రించేందుకు చేయవలసినవన్నీ ప్రభుత్వాలు చేసి తీరుతాయి. ఇందులో నాకు ఎలాంటి సందేహం లేదు. అయితే మనం చెల్లిస్తున్న మానవ మూల్యం మాటేమిటి? తల్లిదండ్రులు, తోబుట్టువులు, ఆత్మీయులను కోల్పోతున్న కుటుంబాలు పడుతున్న బాధ విషయమేమిటి? ఏకైక సంపాదనాపరుడిని కోల్పోయిన కుటుంబాల గతి ఏమిటి? అనాథలైన బాలలకు దిక్కు ఎవరు? ఆలోచించడానికే చాలా భయమేస్తోంది. ఈ దుస్థితికి ఎవరు బాధ్యులు? ఎవరిని నిందించాలి? ఎవరిని నిందించకూడదు? దూషణలు అనవసరం. మనం మన తప్పుల నుంచి గుణపాఠాలు నేర్చుకుని, భవిష్యత్తులో మరింత మెరుగ్గా, మరింత సమర్థవంతంగా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటామా అన్నదే ఇప్పుడు మనముందున్న ఏకైక ప్రశ్న. అలా వివేకవంతంగా వ్యవహరించని పక్షంలో ఆ విష క్రిమి మళ్ళీ వచ్చి మనలను బలిగొనడం ఖాయం. ప్రకృతిని సంపూర్ణంగా జయించామని మనం విశ్వసిస్తున్నాం. మనమేమీ నేర్చుకోలేదన్న సత్యాన్ని మన ఈ అహంకారమే స్పష్టం చేస్తోంది.

మనం నేర్చుకోవల్సిన కొన్ని పాఠాలను పేర్కొంటాను. ఒకటి- మన వైజ్ఞానిక సంస్థలను సంపూర్ణ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో మళ్లీ శక్తిమంతంగా తీర్చిదిద్దుకోదలిచామా? రెండు- మన ప్రజారోగ్య వ్యవస్థను సమగ్రంగా నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్నామా? ఏవో కొన్ని వెంటిలేటర్లను పంపడం కాకుండా అవసరమైన అన్ని చర్యలనూ మనం చేపట్టి తీరాలి. ఇందుకు భారీ పెట్టుబడులు పెట్టవలసిన అవసరముంది. కరోనా మహమ్మారి విజృంభణను ఎదుర్కోలేని నిస్సహాయత కాదు, ప్రస్తుత విపత్తు సంభవించకముందు సాధారణ సమయాల్లో సమగ్ర ఆరోగ్య భద్రతా వ్యవస్థను అభివృద్ధిపరచుకోవడంపై కనీస శ్రద్ధ చూపక పోవడమే భారత్‌కు నిజంగా సిగ్గుచేటైన విషయం. మూడు- ఎన్ని వ్యయప్రయాసలకు ఓర్చి అయినా సరే మన ప్రజలకు అవసరమైన వాక్సిన్లు అన్నిటినీ సత్వరమే సమకూర్చుకోవాలి. కేంద్రప్రభుత్వం ద్వారానే వాటిని సమకూర్చుకోవడం చాలా ముఖ్యం. ప్రతి ఒక్కరికీ టీకా వేసినప్పుడు మాత్రమే మనం ఈ విపత్తు నుంచి బయటపడతామనే సత్యాన్ని విస్మరించకూడదు. నాలుగో పాఠం, పాలన. పాలనా కళ విషయమై మన సంపూర్ణ శ్రద్ధ చూపుతున్నామా? వైరస్‌ను ఎదుర్కోవడంలో ప్రభుత్వాధికారులు, సామాన్య ప్రజల ధైర్య సాహసాలుబీ వారు అనుసరిస్తున్న పద్ధతుల నుంచి మనం నేర్చుకోవాలి.. ఇది కేవలం ఉదాత్త మానవ కృషి గురించి మాత్రమే కాదు, ఉత్కృష్ట పాలనా పద్ధతులు ఉండడం లేదా లేకపోవడం గురించి కూడా అనే విషయాన్ని మనం గుర్తుపెట్టుకోవాలి. నేర్చుకున్నదాన్ని మనం మరింతగా విస్తృతపరచుకోవాలి. ఈ పాఠాలను నేర్చుకోవడం, వాటిని ఆచరించడం అనేదాన్ని మరచిపోకుండా కొనసాగించడమనేది మన ముందున్న ఒక సవాల్.

# ఉత్పత్తి సామర్థ్యం వున్నా వ్యాక్సిన్ ఎందుకు అందడం లేదు?

రెండు రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలుకయ్యే ఖర్చుతో 100 కోట్ల డోసుల వ్యాక్సిన్ కొనుగోలు చేయవచ్చు. సెంట్రల్ విస్టా ప్రాజెక్టును ఒక్క ఏడాది ఆపితే చేతిలో మిగిలే రూ.10,000 కోట్లతో 300 కోట్ల డోసుల వ్యాక్సిన్ ను పొందవచ్చు. పోనీ, ఆ రెండూ వాయిదా వేయకపోయినా, బడ్జెట్‌లో కోవిడ్ వ్యాక్సిన్ ల కోసం కేటాయించిన రూ.35000 కోట్లలో మూడో వంతు ఖర్చు చేసినా దేశానికి, ప్రపంచానికి కూడా సరిపడా వ్యాక్సిన్ ను అందించి వుండే వాళ్ళం.

స్వాతంత్ర్యోద్యమం నుండి స్వావలంబన అన్న భావన మొదట పుట్టుకొచ్చింది. మన ప్రజల, సంస్థల, దేశీయ పరిశ్రమల సామర్థ్యాన్ని పెంపొందించి ఆర్థిక వ్యవస్థను సామ్రాజ్యవాదుల కబంధ హస్తాల నుండి విడిపించుకోవడం ఆ స్వావలంబన అర్థం, లక్ష్యం. ఇక రెండోసారి స్వావలంబన గురించి మాట్లాడింది మోడీ. ఆయన 'ఆత్మనిర్భర భారత్' అని ఇచ్చిన నినాదం అర్థం కేవలం స్థానికంగా ఉత్పత్తి చేయాలన్నది మాత్రమే. స్వావలంబనను పూర్తి అర్థంలో పెంపొందించడంలో విఫలమైనందువల్లనే నేడు మన ప్రజలకి అత్యవసరంగా కావలసిన వ్యాక్సిన్ లను కూడా అందించడంలో విఫలమైనాం.

మొదటి తరహా స్వావలంబన బహుళజాతి గుత్త కంపెనీల ఆధిపత్యాన్ని బద్దలుకొట్టింది. మన దేశానికి జెనరిక్ ఫార్మస్యూటికల్ పరిశ్రమని ఇచ్చింది. అంతర్జాతీయంగానే పేదలకు ఔషధాలను అందించే కేంద్రంగా మన దేశాన్ని నిలబెట్టింది. 1970 పేటెంట్ చట్టం ఆధారంగా మన సిఎస్ఐఆర్ ల్యాబ్స్ విదేశాలలో కనిపెట్టిన ఔషధాలను రివర్స్ ఇంజనీరింగ్ ద్వారా ఔషధాల ఉత్పత్తి సాగించాయి. ఆ విధంగా మన దేశంలో ప్రభుత్వ రంగం లోను, ప్రైవేటు రంగంలో కూడా ఔషధ కంపెనీలు ఏర్పడ్డాయి. ఆ క్రమంలోనే మన దేశం ప్రపంచం లోకెల్లా అతి పెద్ద జెనరిక్ ఔషధాల ఉత్పత్తిదారుగాను, వ్యాక్సిన్ ఉత్పత్తిదారుగాను ఎదిగింది.

మోడీ ఆత్మనిర్భర భారత్ ఆ సామర్థ్యాన్ని అంతటినీ ఉపయోగించుకునే అవకాశాలను జారవిడుచుకుంది. సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ప్రపంచంలోనే అతి పెద్ద వ్యాక్సిన్ తయారీ కంపెనీ. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌లను అందించడానికి ఏర్పాటు చేసిన వేదిక కోవ్యాక్స్. ఆ కోవ్యాక్స్‌కు వ్యాక్సిన్ లను సరఫరా చేయడానికి సీరం ఇన్‌స్టిట్యూట్ ఒప్పందం కుదుర్చుకుంది. కాని ఇక్కడ మన దేశంలో కోవిడ్ ఉధృత రూపం దాల్చడంతో సీరం ఇన్‌స్టిట్యూట్ ఆ ఒప్పందాన్ని పాటించలేకపోతోంది. డబ్ల్యుహెచ్‌వో కు జూన్ కల్లా అందించాల్సి వ్యాక్సిన్ డోసుల్లో 18 కోట్ల డోసులు సప్లై చేయలేని స్థితిలో ఉంది. అదే డిసెంబర్ మాసాంతానికి మరో 20 కోట్ల డోసుల కొరవ ఉండబోతోంది. డబ్ల్యుహెచ్‌వో పై ఆధారపడిన అనేక దేశాల పాలిట ఇది వినాశకరంగా మారనుంది.

మన దేశపు వ్యాక్సిన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కోవిడ్ నేపథ్యంలో మరింత బలోపేతం చేసే బదులు, 'మోడీ ఆత్మనిర్భరత' ఉన్న సామర్థ్యాన్ని దెబ్బ తీసింది. గ్లోబల్ ఉత్పత్తి కేంద్రంగా భారతదేశం పనికిరాదని తేల్చింది.

మోడీ భజన బృందం తప్ప తక్కిన శాస్త్రవేత్తలంతా కరోనా రెండో తాకిడి గురించి ముందే హెచ్చరించారు. శరవేగంగా వ్యాక్సిన్ ఉత్పత్తిని పెంచుకోవలసిన అవసరం అందరికీ అర్థం అయింది. కాని, ఆ పని చేయకుండా, మోడీ ప్రభుత్వం కోవిడ్-19 పైన విజయం సాధించేశామని ప్రకటించేసింది. ఇక ఎన్నికల్లో ప్రతిపక్షాలను ఓడించడమే మిగిలిందన్నట్టు ఎన్నికల యుద్ధంలో మునిగిపోయింది.

ఏం చేసి వుండాల్సింది ?

కోవిడ్-19 తొలి తాకిడి ఉధృతి తగ్గాక, రెండవ తాకిడి మొదలవడానికి ముందు దాదాపు అయిదు నెలల వ్యవధి ఉంది. ఆ కాలంలో కోవిడ్ రోగుల సంఖ్య చాలా తక్కువగా ఉంది. ఈ వ్యవధిలో ఆస్పత్రులను నిర్మించుకోవడం, ఆక్సిజన్ తదితర వైద్య




అవసరాలను సిద్ధం చేసుకోవడం, వ్యాక్సిన్ ఉత్పత్తిని వేగవంతం చేయడం చేసి వుండొచ్చు. వ్యాక్సిన్ ఉత్పత్తి చేయగల కంపెనీలు మన దేశంలో దాదాపు 50 దాకా ఉన్నాయి. సరైన ప్రణాళికతో, ప్రభుత్వ తోడ్పాటుతో ముందుకెళ్ళి వుంటే, ఈ పాటికి దేశ ప్రజలకు అందరికీ వ్యాక్సిన్ అందించడమే కాకుండా ప్రపంచం లోని ఇతర దేశాల అవసరాలను కూడా తీర్చగలిగే స్థితిలో మన దేశం ఉండేది. ఇప్పటికే ప్రపంచంలో రెండు రకాల టెక్నాలజీలతో కోవిడ్ వ్యాక్సిన్ లు తయారు చేస్తున్నారు. మన ఐసిఎంఆర్ రూపొందించి భారత్ బయోటెక్ ఉత్పత్తి చేస్తున్న కోవ్యాక్సిన్, చైనాలో ఉత్పత్తి అవుతున్న కరోనావ్యాక్, బిబిఐబిపి-కార్‌వి, వంటివి మొదటి తరహా టెక్నాలజీతో ఉత్పత్తి అవుతున్నాయి (వీటిని ఇన్‌యాక్టివేటెడ్ వైరస్ వ్యాక్సిన్‌లు అంటారు). ఇక రెండో తరహా వ్యాక్సిన్‌లు మన దేశంలో సీరం ఇన్‌స్టిట్యూట్ ఉత్పత్తి చేస్తున్న కోవిషీల్డ్, గామాలేయా సంస్థ ఉత్పత్తి చేస్తున్న స్పుత్నిక్ వి, కాన్సినో ఉత్పత్తి చేస్తున్న కాన్విడిసియా వంటి వ్యాక్సిన్ లు ఉన్నాయి. వీటిని అడినో వెక్టర్ వ్యాక్సిన్ లు అంటారు.

ఇవి గాక ఇంకా కొన్ని కొత్త టెక్నాలజీలు కూడా ఉన్నాయి. వాటి విషయంలో ఇంకా పూర్తి స్పష్టత రాలేదు కనుక వాటిని పక్కన పెట్టి, మనకు ఇప్పటికే బాగా తెలిసి వున్న రెండు తరహాల టెక్నాలజీలను ఉపయోగించి వ్యాక్సిన్ ఉత్పత్తిని బాగా పెంచవచ్చు. అందుకు తగిన ఉత్పత్తి సామర్థ్యం కూడా మనకు ఉంది.

ముంబై లోని హాఫ్‌కిన్ ఇన్‌స్టిట్యూట్ కు వందేళ్ళ చరిత్ర ఉంది. దానిని ఒక ఆధునిక బయో టెక్నాలజీ కేంద్రంగా అభివృద్ధి చేశారు. ఆ సంస్థ నుండి హాఫ్‌కిన్ బయో ఫార్మస్యూటికల్ కార్పొరేషన్ అనే ప్రభుత్వ రంగ సంస్థ మహారాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో స్థాపించబడి, ప్రస్తుతం ప్రపంచం లోనే పెద్దదైన వ్యాక్సిన్ ఉత్పత్తిదారుగా ఉంది. ఇటువంటివి మొత్తం ఏడు ప్రభుత్వ రంగ సంస్థలు మన దేశంలో ఉన్నాయి. కాని ప్రైవేటీకరణ విధానాలు వచ్చాక ఈ సంస్థలను క్రమంగా దెబ్బ తీయడం ప్రారంభమైంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే వివిధ రకాల వ్యాక్సిన్‌లను ప్రైవేటు సంస్థల నుండి మాత్రమే కొనుగోలు చేయడం ఆనవాయితీ అయిపోయింది. ఏడాది క్రితం వరకూ ప్రపంచం మొత్తం మీద ఉత్పత్తి అయ్యే అన్ని రకాల వ్యాక్సిన్ లలో 60 శాతం ఒక్క భారతదేశమే ఉత్పత్తి చేసేది. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సిడిఎస్‌వో) ప్రకారం మన దేశంలో 21 వ్యాక్సిన్ ఉత్పత్తి సంస్థలు ఉన్నాయి. వీటి ఉమ్మడి ఉత్పత్తి సామర్థ్యం ఏటా 800 కోట్ల డోసులు! ఇవి కాకుండా మరో ముప్పై బయోలాజిక్ కంపెనీలు ఉన్నాయి. వీలికి కూడా వ్యాక్సిన్ ఉత్పత్తి సామర్థ్యం ఉంది. వీటిలో కొన్నింటితో విదేశీ సంస్థలు భాగస్వామ్య ఒప్పందాలు చేసుకున్నాయి కూడా.

అతి పెద్ద పొరపాటు

ఇంత ఎక్కువ సామర్థ్యం ఉండి కూడా ఇప్పుడు మన దేశంలో నెలకు కేవలం 6 నుండి 7 కోట్ల డోసుల వ్యాక్సిన్ మాత్రమే ఎందుకు ఉత్పత్తి అవుతోంది?

కోవిడ్ ను మన దేశం ఓడించేసిందని, కాబట్టి మన ప్రజలకందరికీ వ్యాక్సిన్‌లను తీరుబాటుగా అందించవచ్చునని మోడీ ప్రభుత్వం భావించడమే అతి పెద్ద పొరపాటు. సీరం ఇన్‌స్టిట్యూట్ ఉత్పత్తి చేసే 7 కోట్ల డోసులు, భారత్ బయోటెక్ ఉత్పత్తి చేసే కోటి డోసులు (ఒక నెలకు) మనకు పుష్కలంగా సరిపోతాయని, అందులో నుంచి ఎగుమతి కూడా చేయవచ్చునని ప్రభుత్వం అనుకుంది. 2021 మార్చి 8న జరిగిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (సైన్స్ అండ్ టెక్నాలజీ) కి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నివేదికలో ఈ విషయాన్నే ప్రభుత్వం అధికారికంగా ప్రస్తావించింది. అందులో పేర్కొన్న దానికన్నా నిజానికి తక్కువగా ఆ రెండు కంపెనీలూ ఉత్పత్తి చేయగలుగుతున్నాయి. నెలకు 6 కోట్ల డోసులు మాత్రమే అందించగలుగుతున్నాయి.

ఈ లెక్కన దేశంలో అందరికీ వ్యాక్సిన్ అందించడానికి రెండున్నర సంవత్సరాలు పడుతుంది. అది కూడా ఎటువంటి ఎగుమతులూ చేయకపోతేనే. దీనివలన మూడో విడత కోవిడ్ తాకిడికి, బహుశా నాలుగో విడతకు కూడా భారత ప్రజలు దొరికిపోతారు. పైగా అంతర్జాతీయ వ్యాక్సిన్ మార్కెట్‌లో తనకున్న అగ్రస్థానాన్ని పోగొట్టుకుని భారతదేశం ఒక మూలకు నెట్టివేయబడుతుంది. ఇదీ మోడీ ఆత్మనిర్భరత !

తన వ్యాక్సిన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోడానికి చైనా తన ప్రభుత్వ రంగ సంస్థలు సైనోవ్యాక్, సైనోఫార్మ్ లను ప్రోత్సహించి వ్యాక్సిన్ తయారీ విధానం రూపొందించింది. ఆ వ్యాక్సిన్ లను ఉత్పత్తి చేయడానికి దేశంలో అనేక యూనిట్లకు లైసెన్సులిచ్చింది. తన దేశానికి వెలుపల ఉన్న కంపెనీలకు కూడా లైసెన్సులిచ్చింది.

అదే మోడీ ప్రభుత్వం అయితే, కోవిడ్ ను జయించేశాం అనుకుంది, నిదానంగా వ్యాక్సిన్ ఉత్పత్తి సాగించవచ్చునని భావించింది. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి గాని, కంపెనీలకు లైసెన్సులివ్వడానికి గాని, వాటికి అవసరమైన ఆర్థిక తోడ్పాటును అందించడానికి గాని, వ్యాక్సిన్ కోసం ఆర్డర్లు ఇవ్వడం కాని ఏదీ చేయలేదు. జనవరి 2021లో సీరం ఇన్‌స్టిట్యూట్ కు ఒక కోటి 10 లక్షల డోసులకు మాత్రమే ఆర్డరు ఇచ్చింది. మార్చి నెలాఖరుకు గాని మరో 12 కోట్ల డోసులు రాలేదు. అప్పటికే కరోనా రెండో విడత ఉధృతంగా వ్యాపించింది.

వ్యాక్సిన్ ను వేగంగా ఉత్పత్తి చేసి అందుబాటులోకి తేవడానికి మోడీ ప్రభుత్వానికి ఎంత ఖర్చు అవుతుంది? రూ.3000 కోట్ల పెట్టుబడితో ఏటా 100 కోట్ల డోసుల అదనపు సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. రూ.6000 కోట్ల పెట్టుబడితో 200 కోట్ల డోసులు, రూ.9000 కోట్ల పెట్టుబడితో 300 కోట్ల డోసులు అదనంగా పెంచుకోవచ్చు. ఒక్క ఏడాది లోపే మన దేశ జనాభాకంతటికీ అవసరమైన వ్యాక్సిన్ ను అందించగలిగి వుండేవాళ్ళం. పైగా అంతర్జాతీయంగా సరఫరా చేయడంలో ముందుండేవాళ్ళం. ఇప్పుడు అంతర్జాతీయ సమాజం మనను ఏవిధంగా చూస్తోంది ? హామీలు ఇచ్చి, కాంట్రాక్టులు కుదుర్చుకుని, సొమ్ము పుచ్చుకుని, తర్వాత ఆ కాంట్రాక్టుల ప్రకారం సరఫరా చేయకుండా ఎగ్గొట్టే దేశంగా మిగిలిపోయాం. డబ్ల్యుహెచ్‌వో తో కోవ్యాక్స్ ప్రోగ్రామ్ కోసం 92 దేశాలు ఒప్పందానికి వచ్చాయి. ఆ 92 దేశాల దృష్టిలో మన స్థానం ఇదే.

రెండు రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలుకయ్యే ఖర్చుతో 100 కోట్ల డోసుల వ్యాక్సిన్ కొనుగోలు చేయవచ్చు. సెంట్రల్ విస్టా ప్రాజెక్టును ఒక్క ఏడాది ఆపితే చేతిలో మిగిలే రూ.10,000 కోట్లతో 300 కోట్ల డోసుల వ్యాక్సిన్ ను పొందవచ్చు. పోనీ, ఆ రెండూ వాయిదా వేయకపోయినా, బడ్జెట్‌లో కోవిడ్ వ్యాక్సిన్ లకోసం కేటాయించిన రూ.35000 కోట్లలో మూడో వంతు ఖర్చు చేసినా దేశానికి, ప్రపంచానికి కూడా సరిపడా వ్యాక్సిన్ ను అందించి వుండే వాళ్ళం. ఇప్పుడు మన దేశ ప్రజలను మాత్రమే గాక 92 దేశాల ప్రజలను కూడా కరోనా నుంచి రక్షణ కరువైన స్థితి లోకి నెట్టాం. ఇదీ మన మోడీ గారి 'ఆత్మనిర్భర భారత్' ఈ క్లిష్ట సమయంలో మనకిచ్చిన బహుమతి!

## నిర్లక్ష్యం వీడండి - వరి కొనుగోలు పెంచండి



**మల్లాపూర్, మే 28 ప్రజాపాలన ప్రతినిధి :** మల్లాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ నిర్లక్ష్యం వలన వరి కొనుగోలు వేగవంతం కావడం లేదని ఒకవైపు ఖరీఫ్ సమయం సమీపిస్తున్నందున వర్షాలతో వరి ధాన్యం తడిసేవీలున్నందున చాలా నష్ట పోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ నిర్లక్ష్యం పైన చర్యలు తీసుకొని వరి కొనుగోలు వేగవంతం చేయాలని శుక్రవారం మల్లాపూర్ మండలంలోని రైతులు తహశీల్దార్ రవీందర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పూంద్ర శ్రీనివాస్ రెడ్డి, గాండ్ల రాజారెడ్డి, న్యావనంది లింబారెడ్డి, బొల్లే శంకర్, మారుతి, ఎర్ర భూమయ్య, పల్లికొండ రమేష్, పి శ్రీనివాస్, సాగర్, నాగరాజు, ఆకుతోట లస్మయ్య, రాజం, మాట్ల నడిపి గంగారాం, సింగారపు గంగారాం తదితర రైతులు పాల్గొన్నారు.

## రక్షణ కవచంలా వ్యాక్సిన్ - సంజయ్ కుమార్



**జగిత్యాల, మే 28 (ప్రజాపాలన ప్రతినిధి):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం సూపర్ స్ప్రెడర్స్ గా గుర్తించి వ్యాక్సినేషన్ ఇస్తున్న సందర్భంగా వ్యాక్సినేషన్ కొనసాగుతున్న తీరును స్థానిక ఎమ్మెల్యే డా. సంజాయ్ కుమార్ జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్ తో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాక్సిన్ అనేది మనిషికి రక్షణ కవచంలా పని చేస్తోందని కరోనా నుంచి బయట పడాలంటే వ్యాక్సిన్ ఒక్కటే మార్గమని అన్నారు. వ్యాక్సిన్ పై గతంలో ఎన్నో అపోహలు సృష్టించారని వదంతులు నమ్మవద్దని కోరారు. నిత్యం ప్రజలతో మమేకం అవుతున్న వారిని గుర్తించి టీకా అందించడం హర్షణీయమని అన్నారు. కరోనాపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో వ్యవహరిస్తోందని రానున్న రోజుల్లో అందరికీ వ్యాక్సిన్ అందుబాటులోకి వస్తుందన్నారు. వ్యాక్సిన్ తీసుకునేందుకు అందరూ ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు.

## రుతుస్రావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**జగిత్యాల, మే 28 (ప్రజాపాలన ప్రతినిధి):** రుతుస్రావ దినోత్సవం మే 28 సందర్భంగా యూనిసేఫ్ వారి జగిత్యాల జిల్లా వాలంతరి సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వాహకులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ డీఎంహెచ్వో పుప్పాల శ్రీధర్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు రుతుస్రావం భారం కాదని అది ఒక వరం అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా రుతుస్రావంపై అవగాహన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయని గ్రామీణ స్థాయిలో సైతం బాలికలకు మహిళా సంఘాలకు అవగాహన కల్పించడంపై ఎమ్మెల్యే నిర్వాహకులను అభినందించారు. కరోన కారణంగా జూమ్ యాప్ ద్వారా అవగాహన కల్పించడం కిశోర బాలికలకు ఉపాధి హామీ కూలీలకు మహిళా సంఘాలకు వాలంటీర్ల ద్వారా అవగాహన కల్పించడం మంచి పరిణామమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు సానిటరీ కిట్లను అందించిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా కో-ఆర్డినేటర్ హరిణి జిల్లా వలంటీర్స్ అధ్యక్షురాలు మొన్నేని నీలిమ వాలంటీర్లు మనీషా చిరంజీవి రాజేశ్వర్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కు నివాళులర్పించిన పబ్బతి శేఖర్ రెడ్డి



**వేంకటపల్లి, మే28 (ప్రజాపాలన ప్రతినిధి) :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారకరామారావు 98వ జన్మదినాన్ని పురస్కరించుకుని చిలకానగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పబ్బతి శేఖర్ రెడ్డి డివిజన్లోని బీరప్పగడ్డ పార్టీ కార్యాలయం లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని కొనియాడారు. ప్రభుత్వం విధించిన లాక్ డౌన్ నిబంధనలు ప్రతిఒక్కరూ పాటిస్తూ, కరోనా పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని పబ్బతి శేఖర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పాలన ప్రతినిధి :** శుక్రవారం కాంగ్రెస్ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన -దళిత వ్యతిరేకి కేసీఆర్ -టి ఎస్ పి ఎస్సీ పాలక మండలిని రద్దు చేయాలి- బర్రె జహంగీర్ ఇటీవల నియమించిన టీ ఎస్ పి ఎస్సీ పాలకమండలి నియామకం లో దళితులకు జరిగిన అన్యాయం పై కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లే కార్డ్స్, నల్లజెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ దళిత ముఖ్యమంత్రి హామీ తుంగలో తొక్కిన కేసీఆర్ దళిత వ్యతిరేక విధానాల కొనసాగింపులో భాగంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పాలకమండలి సభ్యుల నియామకాల్లో ఈ రాష్ట్రంలో 16 శాతం పైగా ఉన్న దళితులకు చెందిన ఒక్క సభ్యున్ని కూడా కేటాయించకపోవడం యూనివర్సిటీ వీ.సీ.ల నియామకాల్లో కూడా మొక్కుబడిగా ఒకే ఒక వి.సీ. ని నియమించడం దళితులను అణగదొక్కడమే అని టి ఎస్ పి ఎస్సీ,యూనివర్సిటీ విసి ల నియామకాల్లో సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కారని సాక్షాత్తు టిఆర్ఎస్ మంత్రులకు కూడా వీరందరూ ఎవరో తెలియక పోవడం కెసిఆర్ నియంత పాలనకు నిదర్శనమని వెంటనే వి. సి. ల నియామకాల్ని టి ఎస్ పి ఎస్సీ పాలకమండలిని రద్దు చేసి సామాజిక న్యాయం పాటించి నూతన సభ్యులను వి.సి లని నియమించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈరపాక నర్సింహా,నాయకులు కొల్లూరి రాజు,దండు నరేష్, కాకునూరి మహేందర్, కాసగల్ల చందు,అందె నరేష్, దర్గాయి దేవేందర్, చిలువేరు రమేష్,శ్రీ రామ్ బాల్ రాజ్,గ్యార మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలోని పనులు సకాలంలో పూర్తిచేయాలి



**సారంగాపూర్, మే 28 (ప్రజా పాలన ప్రతినిధి):** సారంగాపూర్ మండల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధిహామీ పథకంలో జరిగేటువంటి పనులు సకాలంలో పూర్తి చేయాలని సారంగాపూర్ స్పెషల్ అధికారి బాలే శివాజీ గ్రామ కార్యదర్శులకు సూచించారు. ఎక్కువ మంది కూలీలకు పని కల్పించడం నర్సరీలలో పెంచే మొక్కలు వచ్చే హరితహారంకు సిద్ధంగా ఉంచలని వైకుంఠ ధామాలు వంద శాతం పూర్తి చేయాలని పూర్తయిన కంపోస్ట్ షెడ్డులలో చెత్త సేకరించి ఎరువుగా మార్చడం మరియు స్వచ్ఛ భారత్ లో మరుగుదొడ్ల నిర్మాణం పలు అంశాలపై పంచాయతీ కార్యదర్శు లకి రివ్యూ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ పుల్లయ్య ఎంపీవో శశికుమార్ రెడ్డి ఏపీవో రాజేందర్ చిరంజీవి ఈజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలోని పనులు సకాలంలో పూర్తిచేయాలి



**సారంగాపూర్, మే 28 (ప్రజా పాలన ప్రతినిధి):** సారంగాపూర్ మండల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధిహామీ పథకంలో జరిగేటువంటి పనులు సకాలంలో పూర్తి చేయాలని సారంగాపూర్ స్పెషల్ అధికారి బాలే శివాజీ గ్రామ కార్యదర్శులకు సూచించారు. ఎక్కువ మంది కూలీలకు పని కల్పించడం నర్సరీలలో పెంచే మొక్కలు వచ్చే హరితహారంకు సిద్ధంగా ఉంచలని వైకుంఠ ధామాలు వంద శాతం పూర్తి చేయాలని పూర్తయిన కంపోస్ట్ షెడ్డులలో చెత్త సేకరించి ఎరువుగా మార్చడం మరియు స్వచ్ఛ భారత్ లో మరుగుదొడ్ల నిర్మాణం పలు అంశాలపై పంచాయతీ కార్యదర్శుల కి రివ్యూ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ పుల్లయ్య ఎంపీవో శశికుమార్ రెడ్డి ఏపీవో రాజేందర్ చిరంజీవి ఈజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కళాకారులకు కళాభినందనలు



**ఎర్రుపాలెం, ప్రజాపాలన ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రవృద కళాకారుల పెన్షన్ రూ1500 నుండి రూ3016 పెంపొందించి వృద్ధ కళాకారుల జీవితాలలో వెలుగు నింపి నటు వం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సాంస్కృతిక సలహాదారులు డాక్టర్ కె.వి.రమణాచారి " సాంస్కృతిక శాఖ మంత్రి "శ్రీనివాస్ గౌడ్ పువ్వాడ అజయ్ లింగాల కమల్ రాజు బాలసాని లక్ష్మీనారాయణ కొండబాల కోటేశ్వరావుశాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ కితెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్మన్ శివ కుమార్ . రామచంద్ర రావు కృష్ణ ప్రసాద్ రెండు జిల్లాల పెద్దలందరికీ ఎర్రుపాలెం మండలం కళాకారులు అధ్యక్షులు తరుపున కళాభివం దనాలు తెలుపుతూ కళాకారులు చేసిన మేలు ఎప్పుడు మర్చిపోరని మండల అధ్యక్షులు తెలిపారు తెలిపారు. "ముల్లంగి గాబ్రియేలు , ఉపాధ్యక్షులువేల్పుల మహంత్ బాబు , .రాజేశ్వరరావు, నాగేశ్వరరావు, సంగయ్య , లక్ష్మణా చారి, షేక్ కరీం, పుల్లయ్య, గురవారెడ్డి, యాకోబు, పురుషోత్తం ఇప్పటికైనా పెన్షన్ రెట్టింపు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# తెలుగుజాతి జ్ఞాపకం ఎన్టీఆర్

### తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామానాధం



**మధిర, ప్రజా పాలన ప్రతినిధి :** 28వ తేదీమధిర మున్సిపాలిటీ నందమూరి తారకరామారావు గారి 99వ జయంతిని లాక్ డౌన్ ,కోవిడ్ నిబంధనల పరిధిలో మధిర నియోజకవర్గ కేంద్రం మధిరలో పలు కార్యక్రమములు ఘనంగా నిర్వహించటమైనది తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం సామాజిక న్యాయంకోసం దళితుల కోసం బడుగు బలహీన వర్గాల కోసం మహిళ కోసం రైతుల కోసం ఫెడరల్ సమాఖ్యత కోసం అధికార వికేంద్రీకరణ కోసం అన్ని రంగాల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారంలోకి వచ్చి నేటికీ వర్తమాన పాలకులకు స్ఫూర్తిగా ఆదర్శవంతంగా ఉండేటట్లుగా సుపరిపాలన అందించారని నాయకులు మాట్లాడి ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులర్పించారు. ఈ నటరత్న ,రాజకీయరత్న నందమూరి తారకరామారావు గారికి భారతరత్న బిరుదును ప్రధానము చేయవలసినదిగా భారత ప్రభుత్వాన్ని కోరుతూ వక్తలు డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వాల పాలనను కాదని వచ్చిన ప్రస్తుత పాలకులు రాజకీయ వలసలను ప్రోత్సహించడం తప్ప ప్రజలకు ఒరగ బెట్టింది ఏమీలేదని రామనాధం మాట్లాడారు ఈ పరిస్థితుల్లో తెలుగు ప్రజలు వారి ఆకాంక్షలు నెరవేర్చు కొనుటకు జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు.

## ముద్దం ప్రకాష్ మృతి జిల్లా దళిత లోకానికి తీరనిలోటు

– ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల, మే 28 (ప్రజాపాలన ప్రతినిధి:** జగిత్యాల జిల్లా పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ, జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు అంబేద్కర్ సంఘం జాతీయ కార్యదర్శి ముద్దం ప్రకాష్ కరోనాతో బాధపడుతు మృతి చెందడం జగిత్యాల జిల్లా దళిత బహుజన సంఘాలకు తీరని లోటని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకాష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులలు అర్పించి వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్నీ కోరారు. జిల్లాలో దళిత బడుగు బలహీన వర్గాలకు సేవతో పాటు అధికారులకు నాయకులకు ప్రజా సంఘాలకు జిల్లాలో మంచి సూపరిషితున్ని కోల్పోవడం ఆయన మరణాన్ని వ్యక్తిగతంగా జీర్ణించుకోలేక పోతున్నామని జీవన్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబ సబ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు వడ్లూరి లక్ష్మణ్ కుమార్ బండ శంకర్ బాలే శంకర్ నక్క జీవన్ కల్లెపల్లి దుర్గయ్య దుమాల రాజ్ కుమార్ కాయితి శంకర్ ధర రమేష్ దుమాల గంగారాం వివిధ దళిత బహుజన సంఘాల నాయకులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.


## ముద్దం ప్రకాష్ మృతి జిల్లా దళిత లోకానికి తీరనిలోటు

– ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల, మే 28 (ప్రజాపాలన ప్రతినిధి:** జగిత్యాల జిల్లా పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ మరియు జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు అంబేద్కర్ సంఘం జాతీయ కార్యదర్శి ముద్దం ప్రకాష్ కరోనాతో బాధపడుతు మృతి చెందడం జగిత్యాల జిల్లా దళిత బహుజన సంఘాలకు తీరని లోటని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకాష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులలు అర్పించి వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్నీ కోరారు. జిల్లాలో దళిత బడుగు బలహీన వర్గాలకు సేవతో పాటు అధికారులకు నాయకులకు ప్రజా సంఘాలకు జిల్లాలో మంచి సూపరిషితున్ని కోల్పోవడం ఆయన మరణాన్ని వ్యక్తిగతంగా జీర్ణించుకోలేక పోతున్నామని జీవన్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబ సబ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు వడ్లూరి లక్ష్మణ్ కుమార్ బండ శంకర్ బాలే శంకర్ నక్క జీవన్ కల్లెపల్లి దుర్గయ్య దుమాల రాజ్కుమార్ కాయితి శంకర్ ధర రమేష్ దుమాల గంగారాం వివిధ దళిత బహుజన సంఘాల నాయకులు ప్రగాఢసానుభూతిని తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి అల్మారాతో పాటు 95 మాస్కులను అందచేసిన.... హోప్ ఫౌండేషన్




**శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి :** శేరిలింగంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి హొప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ అల్మారాతో పాటు ఎన్95 మస్కులను అందచేయడం జరిగింది. గురువారం ఆసుపత్రిలో నిరవహించిన కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్, ఆసుపత్రి డాక్టర్ రామిరెడ్డి అల్మారా తాళాలుతో పాటు సిబ్బంది కోసం ఎన్95 మస్కులను అందచేయడం జరిగింది. కోవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలు అందచేస్తున్న వైద్య సిబ్బంది సేవలను కొండ విజయ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాండు యాదవ్, రెడ్డి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



**పాలేరు మే 28 (ప్రజాపాలన ప్రతినిధి) :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో తెలుగుదేశం మండల పార్టీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి. పి ఎస్ ఆర్ సెంటర్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగువారి గుండె చప్పుడు, తెలుగుదనానికి వన్నె తీసుకొచ్చిన. నందమూరి తారక రామారావు గారి 98వ జయంతి వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆరికట్ల కొండలరావు , నల్లమాస మల్లయ్య, గోగినేని సీతారాం బాబు, పావులూరు వెంకటేశ్వర్లు, తాడేపల్లి వెంకటేశ్వర్లు, వంగవీటి కిషోర్, పాలడుగు పూర్ణ చంద్ర రావు, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు నిత్యావసరాల పంపిణీ



**పాలేరు మే 28 (ప్రజాపాలన ప్రతినిధి) :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి లాక్ డాన్ సందర్భంగా ఇబ్బందిపడుతున్న వికలాంగులకు కూరగాయల వ్యాపారస్తుడు మొగలి నాగయ్య భద్రమ్మ దంపతులు ఆధ్వర్యంలో 20 మంది వికలాంగులకు ఇంటింటికి తిరిగి కూరగాయలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మొగలి వినోద్ , జెర్రిపోతుల అంజని, గడ్డం సత్యం, దేశబోయిన వెంకటేష్, సోమన బోయిన సాయి నవీన్, కోడి రెక్కల వినోద్, జెర్రిపోతుల బాబీ , ఎర్రసంగి పవన్ ,తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చేరు, ప్రజాపాలన ప్రతినిధి :** నియోజక వర్గంలో సూపర్ స్ప్రెడర్ల కు ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం పటాన్చేరు పట్టణంలోని జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో సూపర్ స్ప్రెడర్ల కు ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యాక్సినేషన్ కేంద్రాన్ని సందర్శించి, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శుక్ర, శని వారాలలో వ్యాక్సినేషన్ టీకా వేయుటకు,సమాచార పౌర సంబంధాల శాఖ పరిధిలోని జర్నలిస్టులకు, వ్యవసాయ శాఖ పరిధిలోని ఎరువులు, పెస్టిసైడ్స్, విత్తనాలు డీలర్లు హమాలీలు పౌర సరఫరాల శాఖ పరిధిలోని చౌక ధరల దుకాణాల డీలర్లు, గుమస్తాలు వర్కర్లకు,ఎల్పిజి గ్యాస్ పంపిణీ వర్కర్లకు పెట్రోల్ బంకుల్లో పనిచేసే వర్కర్లకు వ్యాక్సినేషన్ టీకాలు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు ప్రతిరోజు ప్రజల మధ్య ఉంటూ సేవలందించే వారిని ప్రభుత్వం సూపర్ స్ప్రెడర్ల లుగ గుర్తించి, వారు కరోనా బారిన పడకుండా ఉండేందుకు వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. సంబంధిత అధికారులు గుర్తించిన సూపర్ స్ప్రెడర్లలందరూ తమకు కేటాయించిన వాక్సినేషన్ కేంద్రాలలో టీకా తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. వ్యాక్సినేషన్ కేంద్రాలలో భౌతిక దూరం పాటించాలని, తప్పకుండా మాస్కులు ధరించాలని, వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని కోరారు. అలాగే రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కానుకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన స్పెషల్ వాక్సినేషన్ డ్రైవ్ కేంద్రాన్ని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, బల్దియా డిప్యూటీ కమిషనర్ బాలయ్య, తహశీల్దార్లు మహిపాల్ రెడ్డి, శివ కుమార్, తెరాస సీనియర్ నాయకులు విజయ్ కుమార్, ఎస్సై కోటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బెల్లంపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలు



**బెల్లంపల్లి మే 28 ప్రజాపాలన ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత స్వర్గీయ నందమూరి తారక రామారావు 99 వ జయంతి ఉత్సవాలను బెల్లం పల్లిలో ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాల కోసం వారి అభివృద్ధి కోసం 1982లో పార్టీని స్థాపించి 1983 లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు రూపాయికే కిలో బియ్యం, మద్యపాన నిషేధం, జనత వస్త్రాల పంపిణి, పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, మండలాల ఏర్పాటు చేసి పరిపాలనా వ్యవస్థను ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన మహా నాయకుడని వారన్నారు, అలాగే డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి మహిళలు స్వయం ఉపాధి కల్పించి గృహనిర్మాణ పథకాలు, మరియు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన మహానుభావులని, బెల్లంపల్లిలో మెడికల్ కళాశాల మంజూరు పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుచేసి సింగరేణి సంస్థ ను బి ఐ ఎఫ్ ఆర్ లోకి పోకుండా కాపాడి కార్మికులకు వచ్చిన లాభాల నుండి 10 శాతం వాటా ఇప్పించిన ఘనత ఎన్టీఆర్ దని వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని వారన్నారు, అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో పళ్ళు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ అధ్యక్షుడు మనీ రామ్ సింగ్, జిల్లా నాయకులు అమానుల్లాఖాన్, రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్ పాండే, చింతల రమేష్, బి, మల్లయ్య, సిహెచ్ ప్రకాష్, ఆర్ కృష్ణ, జీవరత్నం, సిరికొండ కనకయ్య, ఎండి బుకూర్, సాదిక్, రాజయ్య, యు ఆర్ గంగాధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సొల్లతండలో ఇంటింటి జర సర్వే... పాల్గొన్న సర్పంచ్

**నెల్లికుదురు, మే 27(ప్రజాపాలన) :** మండలంలోని సొల్ల తండాగ్రామపంచాయతీ పరిధిలోగురువారం చేపట్టిన ఇంటింటి జ్వర సర్వేలోహా సర్పంచ్ ధరం సౌత్ మంగ్యా నాయక్ సర్వే టీం తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా మహమ్మారి పట్ల ముందస్తు గాహా ప్రజలను అప్రమత్తం చేయడానికి చేపట్టిన జ్వర సర్వేనుసద్వినియోగం చేసుకోవాలని తండా వాసుల ను కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారులారా ప్రజాప్రతినిధులరా ఇప్పటికైనా అంబులెన్సును వినియోగంలోకి తేవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి డిమాండ్



**మధిర, ప్రజా పాలన ప్రతినిధి :** 28వ తేదీ ఒక తండ్రి మృతదేహన్ని మోటార్ సైకిల్ పై తీసుకువెళుతున్న వీడియో చూసి చాలా బాధ అనిపించింది. ఇదేదో బీహార్ లోనో లేకపోతే ఇంకే రాష్ట్రంలోనో కాదు మేధావులకు నిలయమైన, పలుకుబడి కలిగిన ప్రజాప్రతినిధులను ఎన్నుకొన్న మధిర లో ఇలాంటి పరిస్థితి రావడం అత్యంత భాదాకరం ఓ ప్రజా ప్రతినిధులరా ఖమ్మం జిల్లా అధికారులరా ఇటువంటి సంఘటనలు పునారావృత్తము కాకుండా మధిరలో MP నామా ఇచ్చిన అంబులెన్సు ను తక్షణమే అందుబాటులోకి తేవాలని బెజవాడ రవి డిమాండ్ చేశారు.

## కరోనా సోకిన 91 ఏళ్ల వృద్ధుడికి అరుదైన శస్త్రచికిత్స

### – అవేర్ గ్లెనిగల్స్ గ్లోబల్ వైద్య బృందం





**అమీర్ పెట్ జోన్ (ప్రజాపాలన ప్రతినిధి) :** ప్రమాదవశాత్తు ఇంట్లో క్రిందపడి కాలు, చేయి విరిగిన 91 సంవత్సరాల వృద్ధుడికి అవేర్ గ్లెనిగల్స్ వైద్యులు రెండు అరుదైన శస్త్ర చికిత్సలు చేసి ప్రాణాలు నిలబెట్టారు. ఈ మేరకు హాస్పిటల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైద్యులు సత్యనారాయణ, సుధీర్ ప్రసాద్ లు మాట్లాడుతూ... నగరానికి చెందిన రాధాకృష్ణ మూర్తి(91) ప్రమాదవశాత్తు జారిపడి ఎముకలు విరిగి తీవ్రమైన గాయాలతో బాధపడుతూ గత నెల 30న హాస్పిటల్ ను ఆశ్రయించారు. పలు పరీక్షలు భాగంగా కోవిడ్ పరీక్ష నిర్వహించగా అతనికి పాజిటివ్ వచ్చిందని తెలిపారు. దీంతో డాక్టర్లు విరిగిన ఎముకలను అతికించడానికి శస్త్ర చికిత్స కంటే ముందు వారం రోజుల పాటు కరోనా ట్రీట్మెంట్ అందించామని తెలిపారు. అనంతరం కరోనా నుంచి కోలుకున్నారని నిర్ధారించుకున్న తర్వాత రెండు సర్జరీలు పూర్తిచేసి ఎముకలను అతికించామని తెలిపారు. రెండు వారాల పాటు అతని ఆర్థోపెడిక్,పల్మనాలజీ, వైద్యుల పర్యవేక్షణలో ఉంచి అతను పూర్తిగా కోలుకున్నాడని నిర్ధారణ చేసుకున్న తర్వాత మంగళవారం డిశ్చార్జ్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఒకరి సాయంతో నడవ గలుగుతున్నాడు అని అన్నారు. భవిష్యత్తులో ఎవరి సాయం లేకుండా ఒంటరిగా తన దినచర్యను తానే చేసుకోగలడని తెలిపారు.

## భట్టి విక్రమార్క సిఫార్స్ మేరకు కళాకారులకు జీవనభృతి 3,016 గా పెంపు అసెంబ్లీలో ప్రస్తావించిన మల్లుభట్టి విక్రమార్క



**మధిం, ప్రజా పాలన ప్రతినిధి :** 28వ తేదీ మధిర మున్సిపాలిటీగతం లో మధిర మండల కళాకారుల వన సమారాదానలో పాల్గొన్న భట్టివిక్రమార్క గారికి కళాకారులు వినతి పత్రాన్ని అందజేశారు. వృద్ధ కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వారు వివరించారు. గత ఐదారు నెలల నుంచి వృద్ధ కళాకారులకు పెన్షన్ అందడం లేదని వివరించారు. దీంతో పేద కళాకారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెండింగ్ పెన్షన్లు ఇవ్వడం తో పాటు ప్రస్తుతం ఇస్తున్న పింఛన్ను రూ. 4వేలకు పెంచాలి అని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయాన్ని మల్లుబట్టివిక్రమార్క గారు ముఖ్యమంత్రి గారికి అసెంబ్లీలో ప్రస్తావించి వృద్ధ కళాకారులకు పెన్షన్ పెంచేలా చర్యతిసుకోవాలని కోరడం జరిగిందిదాని ప్రతిఫలమే కళాకారుల పెన్షన్ పెంపు అని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంసెట్టి కిశోర్లి అన్నారు

## అణగారిన వర్గాలకోసం పాటుపడ్డ దళిత ముద్దుబిడ్డ ముద్దం ప్రకాష్ కరోనతో మృతి

### ఘన నివాళ్ళుఅర్పించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల, మే 28 (ప్రజాపాలన ప్రతినిధి):** పంచాయతీ రాజ్ ఇంజనీర్ ముద్దం ప్రకాష్ కరోనాతో బాధపడుతూ గురువారం రాత్రి మరణించడంతో అత్యంత బాధాకరమని వ్యక్తిగతంగా తనకు దళిత జిల్లా వాసులకు తీరని లోటని స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం రోజున ముద్దం ప్రకాష్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజనీర్ ఉద్యోగిగా ఆయన సేవలు మరువలేనివని నిత్యం అభివృద్ధికై పాటుపడే వ్యక్తి ముద్దం ప్రకాష్ అని అన్నారు. అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి స్నేహశీలి మృదుస్వభావి అని అన్నారు. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి ఎస్సీ ఎస్టీ సెల్ సభ్యుడిగా ఆయన ఎన్నో సేవలు చేశారని అణగారిన వర్గాల అభివృద్ధికై పాటుపడ్డ దళిత ముద్దుబిడ్డ ఆయన మరణం వ్యక్తి గతంగా జీర్ణించుకోలేక పోతున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## నిర్లక్ష్యం వీడండి – వరి కొనుగోలు పెంచండి



**మల్లాపూర్, మే 28 ప్రజాపాలన ప్రతినిధి :** మల్లాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ నిర్లక్ష్యం వలన వరి కొనుగోలు వేగవంతం కావడం లేదని ఒకవైపు ఖరీఫ్ సమయం సమీపిస్తున్నందున వర్షాలతో వరి ధాన్యం తడిసేవీలున్నందున చాలా నష్ట పోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ నిర్లక్ష్యం పైన చర్యలు తీసుకొని వరి కొనుగోలు వేగవంతం చేయాలని శుక్రవారం మల్లాపూర్ మండలంలోని రైతులు తహశీల్దార్ రవీందర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పూంద్ర శ్రీనివాస్ రెడ్డి, గాండ్ల రాజారెడ్డి, న్యావనంది లింబారెడ్డి, బొల్లే శంకర్, మారుతి, ఎర్ర భూమయ్య, పల్లికొండ రమేష్, పి శ్రీనివాస్, సాగర్, నాగరాజు, ఆకుతోట లస్మయ్య, రాజం, మాట్ల నడిపి గంగారాం, సింగారపు గంగారాం తదితర రైతులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ - | చేవెళ్ల - | 9849526878 |
| డి. వరప్రసాద్ - | తెల్లాపూర్ - | 9553999990 |
| గణేష్ - | బాలాపూర్ - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి - | మేడిపల్లి - | 9346970159 |
| వెంకటచారి - | మందమర్రి - | 9440868581 |
| వెంకటస్వామి - | మంచిర్యాల - | 9515048103 |
| టి. సురేష్‌చారి - | ఆసిఫాబాద్ - | 9000983108 |
| కళ్యాణ్ సి.ఎం. - | కూకట్‌పల్లి - | 7842672389 |
| ఎం. గైబులు - | వికారాబాద్ - | 9704570475 |
| శైలజ - | శేర్లింగంపల్లి - | 8919627871 |
| సత్య కిషోర్ - | సిద్దిపేట - | 6309723472 |
| సిహెచ్. ఆంజనేయులు - | పరిగి - | 966410714 |
| సి. మోహన్ - | క్యాతనపల్లి - | 9849720940 |
| గొట్టె సురేందర్ - | మంచిర్యాల టౌన్ - | 9248528680 |
| బోడ మనోహర్ నంద - | కరీంనగర్ - | 9492417684 |
| బోడ మమత - | జగిత్యాల - | 9491127684 |
| ఓ.వి. దుర్గారావు - | భద్రాద్రి కొత్తగూడెం- | 9581872881 |
| జె. రాంబాబు - | అశ్వరరావుపేట - | 9505678245 |
| బి. శ్రీకాంత్ - | భద్రాచలం - | 9398430470 |
| సి. సుధీర్‌కుమార్ - | సుజాతనగర్ - | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ - | ఖమ్మం - | 7013953536 |
| పి.ఎన్. శ్రీనివాస్ - | మధిర - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న - | పాలేరు - | 9848895405 |
| ఆర్. రాజేశ్వర్ రావు - | మయూర్ సెంటర్ - | 9160400339 |
| మాలేదు నరేందర్ - | ఖమ్మం రూరల్ - | 8074550397 |
| టివిస్. చక్రవర్తి - | ఖమ్మం టౌన్ - | 9948327333 |
| జి. కోటేశ్వరరావు - | మధిర రూరల్ - | 7793953443 |
| కె. సత్యం - | పటాన్‌చెరు - | 9866500289 |

# బిసి నోట్‌బుక్

# పౌరసత్వం గురించి



భారత రాజ్యాంగం ఆర్టికల్ 4

రాజ్యాంగంలోని రెండు (2) మూడు (3) ఆర్టికల్స్ కింద చేయబడిన శాసనాలు రాజ్యాంగ సవరణలుగా పరిగణించబడవు.

1) రాజ్యాంగంలోని 2) లేక 3) ఆర్టికల్ పరిధిలో ఏదైనా శాసనం రూపొందించ బడినప్పుడు, సదరు శాసనాలలోని అంశాలకు అనుగుణంగా రాజ్యాంగంలోని మొదటి షెడ్యూలు, నాల్గవ షెడ్యూలులో చేయవలసిన మార్పులకు సంబంధించిన విషయాలకు సంబంధించిన వివరాలు కూడా ఆ శాసనంలో పొందుపరచాలి. ఆ క్రమంలో సదరు శాసనం వల్ల ప్రభావితం అయ్యే రాష్ట్రాలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం, ఆయా రాష్ట్రాల శాసనసభలలోని సభ్యుల సంఖ్య, తదితర అనుబంధ, అనుషంగిక అంశాల గురించి ఆ శాసనంలో ప్రస్తావన ఉండాలె.

2) పైన ఉదహరించిన వివరాలతో కూడిన శాసనం ద్వారా, రాజ్యాంగానికి చేయబడిన సవరణలు ఆర్టికల్ 368 క్రింద రాజ్యాంగ సవరణలుగా పరిగణించ బడవు.

**వివరణ:** 1952 నుండి సార్వత్రిక, వయోజన ఓటుహక్కు ద్వారా ఎన్నికవుతున్న ప్రజాప్రతినిధుల ద్వారా పార్లమెంటు, చట్టసభలు ఏర్పడుతూ వస్తున్నాయి. అంతకు ముందు ఏర్పడిన అనేక చట్టసభలు, 1935, అంతకుముందు 1919 భారత శాసన చట్టాల ద్వారా ఎన్నికైన పరిమిత పరిధిలో ఎన్నికైన ప్రతినిధుల ద్వారా ఆయా శాసనసభలు కొనసాగుతూ వచ్చాయి.

నైజాం రాజ్యానికి భారత రాజ్యాంగ పరిషత్‌లో ప్రాతినిధ్యం కల్పించబడలేదు. 1952లో వయోజన ఓటు హక్కు ద్వారా సార్వత్రిక ఎన్నికలు జరిగినప్పటినుండి హైదరాబాద్ రాష్ట్రానికి పార్లమెంటులో, కేంద్రంలో ప్రాతినిధ్యం లభించింది.

**విభాగం - 2**

**పౌరసత్వం గురించి**

**భారత రాజ్యాంగం ఆర్టికల్ 5-11**

**ఆర్టికల్ 5, 6, 7, 8, 9, 10, 11 లు భారత పౌరసత్వమునకు సంబంధించినవి.**

**ఆర్టికల్ 5: రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి పౌరసత్వం**

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చు సమయమునకు ఈ క్రింది అర్హతలను కలిగి ఉన్న వ్యక్తులు భారతీయులుగా పరిగణింపబడతారు:

ఆ వ్యక్తి భారత భూభాగంలో శాశ్వత నివాసం కలిగి ఉండుటయే కాకుండా-

ఎ) ఆ వ్యక్తి భారత భూభాగంలో జన్మించి ఉన్డవలెను (లేక)

బి) ఆ వ్యక్తి యొక్క తల్లిదండ్రులలో ఎవరైనా భారత భూభాగంలో జన్మించి ఉండాలి. (లేక)

సి) భారత రాజ్యాంగము అమలులోకి వచ్చునప్పటికి కనీసం ఐదు సంవత్సరములకు ముందునుండి ఆ వ్యక్తి భారత భూభాగంలో నివశిస్తుండాలి.

**ఆర్టికల్ 6: పాకిస్తాన్ నుండి వలస వచ్చిన వారి పౌరసత్వం:**

అయిదవ అధికరణంలో ఏమి పేర్కొనబడినప్పటికి, భారత రాజ్యాంగం అమలు లోకి వచ్చు సమయమునకు పాకిస్తాన్ భూభాగం నుండి భారత భూభాగంలోనికి వలస వచ్చినవారు, ఈ క్రింది అర్హతలు కలిగి ఉన్నట్లయితే భారతదేశ పౌరులు గానే పరిగణింపబడతారు.

ఎ) భారత ప్రభుత్వ చట్టము, 1935లో నిర్వచింపబడిన విధంగా ఆ వ్యక్తి (పాకిస్తాన్ నుండి వలస వచ్చిన వ్యక్తి) గాని, లేక అతని తల్లిదండ్రులు, లేక వారి తల్లిదండ్రులలో ఎవరైనా భారతదేశములో జన్మించి ఉండవలెను. అంతే కాకుండా,

బి) 1) 1948 జులై నెల 18వ తేదీకి ముందుగానే ఆ వ్యక్తి భారతదేశమునకు వచ్చినట్లయితే, ఆ విధముగా వచ్చినప్పటినుండి భారతదేశ భూభాగములోనే నివశించుచుండవలెను. (లేక)

2) ఒక వేళ ఆ వ్యక్తి 1948 జులై నెల 18వ తేదీ తర్వాత భారత భూభాగం లోనికి వలస వచ్చి ఉండవచ్చు. తనను భారత పౌరునిగా గుర్తించ వలసిందిగా సదరు వ్యక్తి, భారత డొమీనియన్ ప్రభుత్వంచే నియమించబడిన పౌరసత్వ రిజిస్ట్రేషన్ అధికారికి దరఖాస్తు చేసుకుని ఉండి (దరఖాస్తు చేసుకొనుటకు ముందు కనీసం ఆరు నెలలపాటు ఆ వ్యక్తి భారత భూభాగంలో నివశించుచుండవలెను), భారత రాజ్యాంగం అమలులోకి రాకముందే ఆ దరఖాస్తు ఆమోదింపబడి ఉండాలె.

**ఆర్టికల్ 7: పాకిస్తాన్‌కు వలస వెళ్ళిన వారి పౌరసత్వం**

**ఆర్టికల్ 8: భారతదేశం వెలుపల నివశిస్తున్న భారత సంతతి ప్రజల పౌర పౌరసత్వం**

**ఆర్టికల్ 9: స్వచ్ఛందంగా విదేశీ పౌరసత్వం స్వీకరించిన భారతీయులు**

**ఆర్టికల్ 10: భారతీయుడు ఎప్పటికీ భారతీయుడే.**

**ఆర్టికల్ 11: పౌరసత్వానికి సంబంధించిన శాసనముల రూపకల్పనలో పార్లమెంటు అధికారాలు**

పైన ఉదహరింపబడిన ఆర్టికల్‌లలో ఏమి పేర్కొనబడినప్పటికి, పౌరులకు పౌరసత్వాన్ని కల్పించటం, పౌరసత్వాన్ని రద్దు చేయటం మొదలైన అంశాలకు సంబంధించి శాసనాలను రూపొందించే విశేషాధికారం పార్లమెంటుది.

**వివరణ:** ఈ ఆర్టికల్స్ రాజ్యాంగం అమలులోకి వచ్చేనాటికి గల పౌరసత్వానికి సంబంధించిన అంశాలకే పరిమితమని స్పష్టమవుతుంది. అందువలననే రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత భారతదేశంలో జన్మించే వ్యక్తుల పౌరసత్వం గురించి, ఇతర అంశాలను గురించి ప్రత్యేక శాసనాన్ని ఏర్పాటు చేసే అధికారాన్ని పార్లమెంటుకు సంక్రమింపజేస్తూ ఈ అధికరణం రూపొందించ బడింది. ఈ అధికరణం ద్వారా తనకు సంక్రమించిన అధికారాల ద్వారా, పౌరసత్వానికి సంబంధించిన ఒక ప్రత్యేక శాసనాన్ని పార్లమెంటు ఆమోదించింది. 1955లో రూపొందించబడిన ఆ శాసనం పేరే 'భారతీయ పౌరసత్వ చట్టం' (సిటిజన్‌షిప్ యాక్ట్, 1955) పౌరసత్వాన్ని గురించి క్షుణ్ణంగా తెలుసు కోవాలంటే, ఆ చట్టంలో ఏముందో సంగ్రహంగా తెలుసుకోవడం అవసరం.

**విభాగం-3**

**భారత రాజ్యాంగం ఆర్టికల్ 12**

**ఆర్టికల్ 12: ప్రాథమిక హక్కులు - సాధారణ వివరణ**

రాజ్యాంగం మూడవ పార్టులో ఉపయోగించిన (రాజ్యం)లో స్టేట్ అను పదానికి విస్తారమైన అర్థం ఉంది. ప్రభుత్వాలు, పార్లమెంట్, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, స్థానిక సంస్థలు అధీకృత సంస్థలు, పరిపాలనాధికారం గల సంస్థలు, న్యాయ నిర్ణయాధికారం గల సంస్థలు, సందర్భానుసారంగా కొందరు వ్యక్తులు ఇమిడి ఉన్నట్లు అన్వయించుకోవాలె.

ఆర్టికల్ 12 ద్వారా పార్ట్-3లో ప్రాథమిక హక్కులను పార్ట్-4లో స్టేట్ పాలసీల ఆదేశిక సూత్రాలను నిర్వచించింది.

In this Part, unless the context otherwise requires, "the State" includes the Government and Parliament of India and the Government and the Legislature of each of the States and all local or other authorities within the territory of India or under the control of the Govenrment of India.

**ఆర్టికల్ 12: నిర్వచనం**

ఈ విభాగానికి సంబంధించి సందర్భానుసారంగా ప్రత్యేక అర్థం ధ్వనించని యెడల, రాజ్యం అంటే భారత ప్రభుత్వం, పార్లమెంటు, రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్ర శాసనసభలు, భారతదేశ పరిధిలోని స్థానిక సంస్థలు, అధికార సంస్థలు లేదా కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోని స్థానిక సంస్థలు, అధికార సంస్థలు అని అర్థం.

**వివరణ:** భారత రాజ్యాంగంలో పౌరులకు సంబంధించి ప్రాథమిక హక్కులు ప్రధానమైనవి. ఒక రాజ్యం, ఒక దేశంలో కొనసాగుతున్న వ్యవస్థ ఎలాంటిదో అనే విషయాన్ని ఆ రాజ్యంలో, దేశంలో ప్రజలకు హామీ ఇచ్చిన హక్కులు, అవి ఆచరణలో ఉన్న తీరు తెలియజేస్తాయి. రాజరికం, నియంతృత్వం, ప్రజాస్వామ్యం, సైనిక పాలన, సోషలిజం వ్యవస్థ ఏకపార్టీ పాలన, బహుళ పార్టీ పాలన, భావప్రకటన స్వేచ్ఛ, ఆస్తి హక్కు, ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి పోవడం, ఆయుధ ధారణ, విద్యా హక్కు, ప్రభుత్వాలను, ప్రజాప్రతినిధులను ఎన్నుకునే హక్కు, ప్రశ్నించే హక్కు, పరిశ్రమలు, ఉత్పత్తి సాధనాలు, ఉత్పత్తి సంబంధాలు, ఉత్పత్తి శక్తులు, మార్కెటింగ్ వాటిని నిర్దేశించే శక్తులు, యాజమాన్యం మొదలైన వాటిని అనుసరించి విశ్లేషించి ప్రజలు ఏ వ్యవస్థలో బతుకుతున్నారో తెలుపుతాయి. భారత రాజ్యాంగం బహుళ పార్టీ వ్యవస్థలో మిశ్రమ ఆర్థిక వ్యవస్థతో ప్రాథమిక హక్కులను పొందుపరిచింది. ప్రాథమిక హక్కులకు ఆదేశిక సూత్రాలకు మధ్య వైరుధ్యం ఏర్పడ్డప్పుడు ఆదేశిక సూత్రాలకు ప్రాధాన్యత ఇవ్వడం సామాజిక న్యాయం. ప్రాథమిక హక్కులకు ప్రాధాన్యత ఇవ్వడం పౌరుల, కొన్ని సామాజిక వర్గాల ప్రయోజనాలకి పరిమితం. వీటిని ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, రిజర్వేషన్లు, కోర్టు తీర్పులు, ఆయా ఆర్టికల్స్‌లలో చేసిన చర్చల్లో వివరంగా తెలుసుకుందాం.

## హాస్పిటల్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



**బెల్లంపల్లి, మే 27 ప్రజా పాలన ప్రతినిధి :** ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన ఆస్పత్రి భవనాలను నిర్మించుకొని ప్రారంభించడం గర్వంగా ఉందని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. బుధవారం నాడు కాసిపేట మండలం ముత్యం పల్లి గ్రామంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలను జిల్లా కలెక్టర్ భారతి హోళీ కేరి తో కలిసి ప్రారంభించడం ఎంతో గర్వంగా ఉందని అన్నాడు, దీనివల్ల మారుమూల గ్రామాల ప్రజలకు వైద్య సదుపాయాలను త్వరితగతిన అందించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మండలంలోని ప్రజలందరూ ఆస్పత్రిని ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, జెడ్ పి టి సి చంద్రయ్య ఎంపీపీ ఉపాధ్యక్షులు విక్రమ్, మండల తెరాస అధ్యక్షుడు రమణారెడ్డి, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తెరాస నాయకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వయో పరిమితి లేకుండా జర్నలిస్టులకు వ్యాక్సిన్

### టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్



**ఆసిఫాబాద్ జిల్లా మే27 (ప్రజాపాలన ప్రతినిధి) :** కరోనా నివారణలో భాగంగా అందిస్తున్న వ్యాక్సిన్ ను వయసుతో సంబంధం లేకుండా జిల్లాలోని జర్నలిస్టులకు నేటి నుండి ఈ నెల 30 వరకు వ్యాక్సిన్ ను వేయనున్నట్లు టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగానే జిల్లాలోని 6 కేంద్రాలలో వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందన్నారు. జిల్లా కేంద్రంలో ఆసిఫాబాద్, వాంకిడి, మండల జర్నలిస్టులకు, అదేవిధంగా జైనూర్ మండల కేంద్రంలో జైనూర్, లింగాపూర్, సిర్పూర్,( యు) కెరమెరి, రెబ్బెన మండల కేంద్రంలో తిర్యాని, సిర్పూర్ టి మండల కేంద్రంలో సిర్పూర్ టి చింతల మానేపల్లి కౌటాల, పెంచికల్పేట్ మండల కేంద్రంలో దహేగాం, బెజ్జూర్, కాగజ్ నగర్ మండల కేంద్రంలో కాగజ్నగర్ జర్నలిస్టులకు వ్యాక్సిన్ ప్రక్రియ చేపట్టేలా జిల్లా వైద్యాధికారులు నిర్ణయించినట్టు తెలిపారు. వ్యాక్సిన్ ను ప్రతి ఒక్క జర్నలిస్ట్ వయస్సుతో సంబంధం లేకుండా తీసుకోవాలని, అవకాశాన్ని ప్రతి ఒక్క జర్నలిస్టు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలి

### అప్ప పెల్లి లో కొనుగోలు కేంద్రం ప్రారంభం

### ఎంపీపీ అరిగెల మల్లికార్జున్

**ఆసిఫాబాద్ జిల్లామే27(ప్రజా పాలన, ప్రతినిధి) :** రైతులకు ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలని ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ అన్నారు. గురువారం మండలంలోని అప్ప పెల్లి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మల్లికార్జున మాట్లాడుతూ రైతులు దళారులకు వరి ధాన్యాన్ని అమ్ముకొని నష్ట పోకుండా ఉండడానికి ప్రభుత్వం కరోనా సమయంలో కూడా సరైన మద్దతు ధరతో ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు. రైతుల దగ్గర ఉన్న చివరి గింజ వరకు కొనుగోలు చేపట్టాలన్నారు. అనంతరం గ్రామంలోని గర్భిణీలకు బాలామృతం ద్వారా అందించే పౌష్టికాహారం ప్యాకెట్లను పంపిణీ చేశారు. వీరి వెంట సింగిల్విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, సర్పంచ్ బాబురావు, ఏ ఈ ఓ శృతి, రమణ, నాయకులు బద్రి సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.



## సూర్యాపేట జిల్లాకు వెళ్లి బాల్యవివాహాన్ని ఆపిన సి.డ.బ్ల్యు.సి, పోలీస్





**దంతాలపల్లి, ప్రజాపాలన ప్రతినిధి :** ఈ నెలలోనే ఇప్పటివరకు 80 బాల్యవివాహాలను ఆపిన వైనం దంతాలపల్లి మండలం రామానుజపురం గ్రామానికి గ్రామంలో బాల్య వివాహం జరుగుతుందని తెలిసి అక్క డి కి వెళ్లిన చైల్డ్ లైన్ , చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సిబ్బందికి సంబంధిత బాధ్యులు పెండ్లి కుమారుడు, పెండ్లి పిల్లను తప్పించడంతో చేదు అనుభవం ఎదురైంది, ఆ తర్వాత రాత్రి 12 గంటలకు పెళ్లికూతురు వాళ్ళ అమ్మమ్మ గ్రామమైన సూర్యాపేట జిల్లా, మద్దిరాల మండలం గుమ్మడవెల్లి గ్రామంలో వివాహం జరుగుతుందని పక్కా సమాచారంతో ప్రత్యక్షంగా రంగంలోకి దిగిన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ దంతాలపల్లి సబ్ ఇన్స్పెక్టర్ -మురళీధర్ సహకారంతో హుటాహుటిన సూర్యాపేట జిల్లా కు వెళ్లి సంబంధిత జిల్లా,మండల పోలీసు అధికారులు సహకారంతో పెండ్లి కార్యక్రమాలను ఆపి,బాల్య వివాహ బాధితురాలిని అర్ధ రాత్రి పూట రెండు గంటలకు జిల్లా కేంద్రానికి మహిళా పోలీస్ ఎస్కార్ట్ తో తరలించడం జరిగిందని డాక్టర్ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా డా,అశోక్ లాక్ డౌన్ బాధ్యతల్లో తలమునకలై ఉన్నా సబ్ ఇన్స్పెక్టర్ మురళీధర్ ను సి.డబ్ల్యు.సి .ప్రత్యేకంగా అభినందించింది. ఈ కార్యక్రమంలో లో చైల్డ్ లైన్ కోఆర్డినేటర్-తప్పెట్ల వెంకట్, సిబ్బంది అరుణ, అనిల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### స్వర్గీయ నందమూరి తారక రామారావు 99 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన

## బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్సిస్టిట్యూట్

### వేడుకలకు హాజరైన నందమూరి బాలకృష్ణ



**శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి :** విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు, తెలుగుదేశం వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 99 వ జయంతి ఉత్సవాలను శుక్రవారం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ లో ఘనంగా నిర్వహించారు. లక్షలాది క్యాన్సర్ రోగులకు ఆశాకిరణంగా నిల్చిన సంస్థ వ్యవస్థాపకులు కూడా అయిన యన్ టి ఆర్ జన్మ దినోత్సవ వేడుకలలో సంస్థ చైర్మన్ నందమూరి బాలకృష్ణ పాల్గొన్నారు. ముందుగా సంస్థ ఆవరణలో ఉన్న నందమూరి బసవతారక రామారావు విగ్రహాలకు బాలకృష్ణ పుష్పాంజలి ఘటించిన అనంతరం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేషెంట్లతో ముచ్చటించి వారి బాగోగులకు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రపంచ స్థాయి క్యాన్సర్ చికిత్స అందుబాటైన ధరలలో పేదలకు కూడా అందించాలనే లక్ష్యంతో స్వర్గీయ యన్ టి ఆర్ స్థాపించిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. భవిష్యత్తులో ఎన్నో మైలు రాయిలకు అధిగమించి సంస్థ ముందుకు వెళుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ హాస్పిటల్ స్థాపించడంలో స్వర్గీయ యన్ టి ఆర్ పోషించిన పాత్ర, ఆయన దూరదృష్టి నేడు దేశంలోనే అగ్రగామి క్యాన్సర్ చికిత్సా కేంద్రంగా ఎదిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెయస్ ఆర్ ప్రసాద్, ట్రస్టు బోర్డు సభ్యులు, డా. టియస్ రావు, మెడికల్ డైరెక్టర్, సీఓఓ జి రవి కుమార్, డా. కల్పనా రఘునాధ్, అసోసియేట్ డైరెక్టర్, డా. కోటేశ్వర రావు, మెడికల్ సూపర్నింటెండెంట్, తదితరులు పాల్గొని సంస్థ వ్యవస్థాపకునికి ఘనంగా అంజలి ఘటించారు.

# డార్లింగ్ ప్రభాస్‌పై శృతి క్రేజీ కామెంట్స్..!




దక్షిణాది స్టార్ హీరోయిన్ శృతి హాసన్.. ప్రస్తుతం కెరీర్ పరంగా వరుస సినిమాలతో బిజీ అయ్యేందుకు ట్రై చేస్తోంది. అలాగే వచ్చిన అవకాశాలను కూడా వదులుకోకుండా ఓకే చెబుతూ అలా షెడ్యూల్స్ బిజీ చేసుకుంటుంది. లవ్ – బ్రేకప్ లాంటి సిట్యుయేషన్స్ తర్వాత అమ్మడు సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది క్రాక్ సినిమాతో తెలుగులో ఖాతా పునఃప్రారంభించింది. రాగానే సూపర్ హిట్ అందుకుంది. క్రాక్ సినిమా శృతికి మర్చిపోలేని హిట్ ఇచ్చింది. అలా ఆ సినిమా హిట్ అయిందో లేదో వెంటనే అమ్మడికి ఆఫర్స్ అలా వచ్చిపడ్డాయి. అందులో ఓ పాన్ ఇండియా సినిమా కూడా లభించడం శృతి అదృష్టం అనే చెప్పాలి. దీనితో పాటు ఓ తమిళ సినిమా కూడా చేస్తోంది. మరికొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయని టాక్. అయితే అసలు విషయం ఏంటంటే.. శృతి చేతిలో ప్రస్తుతం మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతితో లాభం సినిమా ఉంది. అలాగే డార్లింగ్ ప్రభాస్ సరసన సలార్ సినిమాలో నటిస్తోంది. ఈ రెండు సినిమాలు పెద్దవే కానీ సలార్ మూవీ పాన్ ఇండియా లెవెల్లో రూపొందుతుంది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమాతో శృతి డ్రీమ్ తీరనుంది. ఎందుకంటే.. ఈ వయ్యారికి డార్లింగ్ తో సినిమా చేయాలనే డ్రీమ్ ఉందట. ఆ విషయం ఇదివరకే ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. కానీ ఆమె చెప్పిందో లేదో వెంటనే సలార్ మూవీ ఓకే కావడం అదృష్టంగా భావిస్తుంది. ప్రస్తుతం శృతి ఫుల్ ఖుషి అనే చెప్పాలి. ఇదిలా ఉండగా.. ఇప్పటికే శృతి సలార్ సినిమాకు సంబంధించి ఓ షెడ్యూల్ కూడా పూర్తి చేసుకుంది. అలాగే ఈ సినిమాలో శృతి రోల్ గురించి కూడా వార్తలు వైరల్ అవుతున్నాయి. సలార్ సినిమాలో శృతి ఓ జర్నలిస్ట్ పాత్రలో కనిపించనుందని ఇప్పటికే కథనాలు వెలువడ్డాయి. మరి అందులో ఎంతవరకు నిజం ఉందో తెలియదు కానీ మేకర్స్ నుండి అదే నిజం అన్నట్లుగా సిగ్నల్ వచ్చినట్లు ఇండస్ట్రీ టాక్. ప్రస్తుతం కరోనా కారణంగా సలార్ షూటింగ్ ఆగిపోయింది. తాజాగా అమ్మడు మీడియాతో సంభాషణలో మాట్లాడుతూ.. "ఇప్పటివరకు నేను సలార్ చిన్న షెడ్యూల్ మాత్రమే చేసాను. కానీ డార్లింగ్ ప్రభాస్ చాలా హంబుల్ పర్సన్ అలాగే ఎప్పుడు పాజిటివ్ గా ఉంటారు. మా డైరెక్టర్ కూడా అంతే. ఈ సినిమాలో భాగమైనందుకు చాలా హ్యాపీగా ఉంది" అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం శృతి మాటలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి.

# కోకాపేట షెడ్యూల్‌తో 'ఆచార్య'కు గుమ్మడికాయ




చిరంజీవి ఆచార్య సినిమా షూటింగ్ చివరి దశలో ఉండగా కరోనా సెకండ్ వేవ్ తో నిలిచి పోయిన విషయం తెల్సిందే. చరణ్ మరియు సోనూ సూద్ లపై షూటింగ్ చేస్తూ ఉండగా సోనూ సూద్ కు కరోనా పాజిటివ్ గా నిర్థారణ అయ్యింది. అలా నిలిపి వేసిన షూటింగ్ లాక్ డౌన్ కారణంగా మరి కొన్ని రోజులు వాయిదా వేయాల్సి వచ్చింది. షూటింగ్ లకు వచ్చే నెల నుండి తిరిగి అనుమతులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. కోకాపేట లో తుది షెడ్యూల్ ను ప్లాన్ చేశారు. జులై లో 20 రోజుల షెడ్యూల్ తో ఆచార్య కు గుమ్మడి కాయ కొట్టే అవకాశాలు ఉన్నాయట. తుది షెడ్యూల్‌లో చిరంజీవి.. చరణ్ మరియు సోనూసూద్ తో పాటు కీలక నటీనటులు పాల్గొనబోతున్నారు. ఈ నెలలో సినిమా విడుదల అవ్వాల్సి ఉన్నా కూడా సెకండ్ వేవ్ తో మొత్తం ప్లాన్ తలకిందులు అయ్యింది. జులై లో సినిమాను ముగించే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆగస్టులో పరిస్థితులు అనుకూలించినా కూడా విడుదలకు సిద్ధం కాదు. కనుక సినిమా ను దసరా వరకు విడుదల చేసే అవకాశాలు కనిపించడం లేదని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. చిరు.. చరణ్ లు కలిసి నటిస్తున్న సినిమా అవ్వడంతో అభిమానులతో పాటు అన్ని వర్గాల వారిలో కూడా ఆసక్తి నెలకొంది. పెద్ద ఎత్తున ఈ సినిమా ను కొరటాల శివ తెరకెక్కిస్తు న్నాడు. అపజయం ఎరుగని కొర టాల శివ ఖచ్చితంగా ఈ సినిమా తో మెగా ఫ్యాన్స్‌కు బిగ్గెస్ట్ సక్సెస్‌ను ఇవ్వబోతున్నాడు అనే నమ్మకం వ్యక్తం అవుతోంది. చిరంజీవి ఆచార్య ముగిస్తే మరో మూడు సిని మాలు లైన్ గా వేచి ఉన్నాయి. ఆచార్య షూటింగ్ పూర్తి చేసి విడుదల వరకు ఆగకుండా లూసీఫర్ ను చిరంజీవి మొదలు పెట్టే అవకాశం ఉంది. అలాగే కొరటాల కూడా ఎన్టీఆర్ తో సినిమా మొదలు పెట్టబోతున్నాడు.

# ఇండస్ట్రీ చాలా క్రూరమైంది.. అదే ఇంటరెస్టింగ్: గోవాబ్యూటీ హాట్ కామెంట్స్



తెలుగు చిత్రపరిశ్రమను కొన్నేళ్ల పాటు తన అందాల ఆరబోతతో షేక్ చేసేసింది గోవా బ్యూటీ ఇలియానా. టాలీవుడ్ సినిమాల్లో మాత్రం తన వయ్యారాలు మాములుగా ఒలికించలేదు. 'దేవదాస్' సినిమా తో తెలుగు తెరపై అడుగుపెట్టిన ఈ బ్యూటీ తక్కువ టైంలోనే టాప్ హీరోల సరసన నటించి బాక్సాఫీస్ హిట్లను తన ఖాతాలో వేసుకుంది. ఫస్ట్ సినిమాతోనే విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకొని పోకిరి జల్సా కిక్ సినిమాలతో అభిమానుల కలలరాణిగా వెలిగిపోయింది. అమ్మడు జులాయి సినిమా తర్వాత పలు సినిమాలు చేసింది కానీ తన రేంజిలో ఆకట్టుకోలేదు. సినీ ఫీల్డ్ అంటే పోటీ ప్రపంచం అని అందరికి తెలిసిందే. కాస్త ఆలస్యం అయినా వెనక్కి పడిపోతుంటారు. అడపాదడపా తమిళ సినిమాలలో కనిపించిన ఇలియానా.. బర్ఫీ సినిమాతో బాలీవుడ్ లో అడుగుపెట్టింది. ఫస్ట్ మూవీతో క్రేజ్ పెరిగినప్పటికీ అవకాశాలు మాత్రం పెద్దగా రాలేదు. ఆ మధ్య తెలుగులో కేవలం తనను గ్లామర్ పాత్రలకే అంకితం చేసారని అందుకే నాకు నటనకు స్కోప్ ఉన్న పాత్రలు దొరకలేదని వాపోయింది. అయితే తాజాగా అమ్మడు ఓ ఇంటర్వ్యూలో పలు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇలియానా మాట్లాడుతూ.. ఇండస్ట్రీలో ప్రతిదీ ప్రజలకే వర్తిస్తుంది. ఓ కళాకారిణిగా ప్రేక్షకులు ఎల్లప్పుడూ తమను చూస్తూ ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపింది. ఇండస్ట్రీ అనేది చాలా క్రూరమైన ప్రదేశం అనే చెప్పాలి. ప్రజాదరణ విషయంలో పరిశ్రమలో సమతుల్యం లేదని ఆమె చెప్పుకొచ్చింది. అలాగే ఇండస్ట్రీ చాలా క్రూరమైనది. కానీ ఇక్కడ కేవలం ఎల్లప్పుడూ ప్రేక్షకులు మిమ్మల్ని చూస్తూ ఉండటం ఇష్టపడతారు. ఒక నటుడికి సరైన గుర్తింపు లభించని సమయంలో వారు తమ మార్క్ కోల్పోతారని.. అదే ప్రాథమిక విషయం అంటోంది ఇలియానా. నేను చూడటానికి ఇష్టపడని నటుడితో సినిమా చూడటానికి నేను ఇష్టపడను. మీకు నచ్చని ఏ నిమిషంలో అయినా మీరు మీ మార్క్ కోల్పోవచ్చు. ఓ కోణంలో ఇండస్ట్రీ చాలా దారుణంగా ఉంది. కానీ ఇక్కడ అలాంటి అంశాలకే ఆదరణ లభిస్తుంది. లైఫ్ లో అన్ని మంచి విషయాలే ఉండకూడదు. అప్పుడప్పుడు కొంచం కరుకైనా విషయాలు కూడా ఉంటాయి. అదికూడా ఇంటరెస్టింగ్ గానే ఉంటుంది. అలాంటి విషయాలే బాగా కష్టపడి పనిచేసేలా చేస్తాయి." అంటోంది ఇల్లు బేబీ. ప్రస్తుతం అమ్మడు "అన్ ఫెయిర్ అండ్ లవ్లీ" అనే సినిమాలో నటిస్తోంది.

# కూతురు ఛాలెంజ్‌ను స్వీకరించి లుక్ మార్చిన హీరో



లాక్ డౌన్ కారణంగా సినిమా స్టార్స్ అంతా కూడా ఇంటికే పరిమితం అవుతున్నారు. ఈ సమయంలో చాలా మంది స్టార్స్ వారి పిల్లలతో ఎక్కువ సమయంను గడుపుతున్నారు. ఎక్కువగా పిల్లలతో గడిపే అవకాశం లేని స్టార్స్ కు కూడా ఇప్పుడు పిల్లలతో ఎక్కువ సమయం గడిపే అవకాశం వచ్చింది. మంచు విష్ణు కూడా ఇటీవల కాలంలో ఎక్కువగా పిల్లలతో సమయం గడుపుతున్నాడు. గత మార్చి నుండి మంచు విష్ణు గడ్డంలోనే కనిపిస్తూ వస్తున్నాడు. ఆయన పెద్ద పాప గడ్డం తీసేస్తే ఒక నెల రోజుల పాటు మాట వింటానంటూ ఛాలెంజ్ చేసింది. అందుకు మోహన్ బాబును సాక్ష్యంగా పెట్టింది. మంచు విష్ణు షేర్ చేసిన ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. నాన్న గడ్డం తీసేస్తే నేను నెల రోజుల పాటు నేను చెప్పిన మాట వింటానంటూ మోహన్ బాబు ముందు మంచు విష్ణు కూతురు అంటుంది. అప్పుడు విష్ణు తను ఎప్పుడు కూడా నా మాట వినదు. ఈసారి ఛాన్స్ దక్కింది కదా అంటూ గడ్డం తీసేశాడు. గత ఏడాది మార్చి నుండి అంటే దాదాపుగా 15 నెలలుగా గడ్డంతోనే ఉంటూ ఉన్న విష్ణు గడ్డంను తొలగించాడు. గడ్డంను తీయడంతో మొదట చిన్న పాప విష్ణు ను గుర్తించలేదు. ఆ తర్వాత దగ్గరకు వచ్చింది. ఇక బాబు కూడా సిగ్గు పడుతూ నవ్వుతూ తండ్రి వద్దకు వచ్చాడు. గడ్డం తీసిన తర్వాత విష్ణు తన తండ్రి వద్దకు వెళ్లగానే ఆశ్చర్యపోయాడు. ఆ తర్వాత తల్లి కూడా ఆశ్చర్యంతో ఒక నవ్వు నవ్వింది. ఆ తర్వాత కూతురు వద్దకు వెళ్లి నేను నీ ఛాలెంజ్ ను స్వీకరించాను అన్నట్లుగా నిల్చున్నాడు. అప్పుడు సరే నేను అన్నట్లుగా నెల రోజుల పాటు నీ మాట వింటాను అన్నట్లుగా రియాక్షన్ ఇచ్చింది. మొత్తానికి మంచు విష్ణు కూతురు ఛాలెంజ్‌తో ఏకంగా ఏడాది తర్వాత గడ్డం తీసి కనిపించాడు.



# వేడెక్కిస్తున్న హాట్ స్విమ్ సూట్ అందాలు..!

సినీ ఇండస్ట్రీకి సంబంధించి అందాలను ఆరాధించే గ్లామర్ ప్రియులకు ఢిల్లీ బ్యూటీ శ్రద్ధా ఆర్య గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఎందుకంటే బాలీవుడ్ టు టాలీవుడ్ వరకు ఈ వయ్యారి గ్లామర్ షో ద్వారా అందరికి సుపరిచితం అయింది. న్యూఢిల్లీలో పుట్టి పెరిగిన ఈ 33ఏళ్ల బ్యూటీ.. ముంబై యూనివర్సిటీ నుండి మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ లో పట్టా పొందింది. అయితే కాలేజీ టైంలోనే గ్లామర్ ఫీల్డ్ పై మక్కువతో ముంబైకి మకాం మార్చేసింది. ఆ సమయంలో పలు టాలెంట్ షోలలో పాల్గొని చివరికి.. 2006లో కల్వనీన్ కాదలి అనే తమిళ సినిమాతో సినీకెరీర్ ప్రారంభించింది. ఆ తర్వాత రాంగోపాల్ వర్మ తెరకెక్కించిన 'నిశ్శబ్ద్' సినిమాతో బాలీవుడ్ లో అడుగుపెట్టింది. అలాగే షాహిద్ కపూర్ సరసన పాఠశాల సినిమాలో కూడా మెరిసింది. ఇక 2007లో గొడవ అనే సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలో అరంగేట్రం చేసింది. కానీ డెబ్యూ మూవీ ఫ్లాప్ అయ్యేసరికి మళ్లీ గ్యాప్ తీసుకొని 2010లో కోతిమూక – రోమియో సినిమాలు చేసింది. ఆ సినిమాలు కూడా అమ్మడికి పెద్దగా గుర్తింపు తేకపోవడంతో వేరే భాషల్లో ప్రయత్నాలు చేసింది. ఆ విధంగా శ్రద్ధా తమిళ – మలయాళం – కన్నడ – పంజాబీ భాషల్లో సినిమాలు చేసింది. ఎక్కడా కెరీర్ క్లిక్ అవ్వకపోవడంతో అమ్మడు ముంబైకి వెళ్ళిపోయి షోలు – సీరియల్స్ లో కెరీర్ కంటిన్యూ చేసింది. ఎక్కువగా టీవీ షోలు – సీరియల్స్ ద్వారా అమ్మడు బాలీవుడ్ ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. సినిమాలు తక్కువ చేసింది కానీ శ్రద్ధా అందాల ఆరబోతతో ప్రేక్షకుల మనసు దోచేసుకుందని చెప్పవచ్చు. అందుకే ఇప్పటికి అమ్మడు సోషల్ మీడియాలో గ్లామర్ ఫోటోస్ పెడితే ఇంకా మీ ఆకట్టుకునే అందాలను బాగా మిస్ అవుతున్నాం అంటూ కామెంట్స్ చేస్తుంటారు ఫ్యాన్స్. నిజానికి సినిమాలకంటే కూడా సోషల్ మీడియాలో చాలా యాక్టీవ్ గా ఉంటోంది శ్రద్ధా. తాజాగా కుర్రకారుకు మతులుపోయే విధంగా స్విమ్ సూట్ పిక్స్ పోస్ట్ చేసింది. ఇదివరకు సినిమాల్లో బికినీ షోతో అదరగొట్టిన శ్రద్ధ వయ్యారాలను ఇలా స్విమ్ సూట్ లో చూసేసరికి ఫ్యాన్స్ అల్లాడిపోతున్నారు. ఫ్లవర్స్ తో కూడిన స్విమ్ సూట్ లో షవర్ బాత్ చేస్తూ అందాలన్నీ ప్రదర్శించింది అమ్మడు. టాప్ టు బాటమ్ బికినీకి ఏమాత్రం తీసిపోకుండా అందాలను ఫోటోలలో కవర్ చేశారు. ప్రస్తుతం వయ్యారి హాట్ షోకు ఫిదా అయిపోయి పిక్స్ వైరల్ చేస్తున్నారు నేటిజన్లు.

Ph : 040-23233989
SNEHA MACS Ltd.
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
Regd. No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS
SNEHA CLUB 20 YEARS CELEBRATIONS
స్నేహ పెన్షన్ స్కీమ్ లో
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును.

| మీ డిపాజిట్ పై లభించే వడ్డీ | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55,000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి
మీ డిపాజిట్ 7 సం॥కే రెట్టింపు (DOUBLE)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళి కోసం కానుకగా

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989